RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 11 || సంచిక : 161 || ఆదిలాబాద్ || బుధవారం, ఏప్రిల్ 03, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## సింగరేణి సంస్థ ఆల్ టైమ్ రికార్డు సాధించడం పట్ల హర్షం

బెల్లంపల్లి, ఏప్రిల్ 2(ఎ.ఎం.ఎస్): సింగరేణి సంస్థ ఆల్ టైమ్ రికార్డు 70. 02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం పట్ల ఐఎన్టీయుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతమైన అధికారి బలరామ్ ను సంస్థ సీ అండ్ ఎండీగా నియమించడం వల్ల ఆల్ టైమ్ రికార్డు ఉత్పత్తితో పాటు దాదాపు రూ. 3 వేల కోట్ల నికర లాభాలు సాధించగలుగుతున్నామన్నారు.

## డ్రగ్ ఇన్ స్పెక్టర్ తల్లిదండ్రులకు అభినందన

ధర్మపురి, ఏప్రిల్ 2(ఎ.ఎం.ఎస్): గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన మిట్టపెల్లి శ్రీధర్ సెంట్రల్ డ్రగ్ ఇన్ స్పెక్టర్ గా హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం డ్రగ్స్ కంట్రోల్ ఆఫ్ ఇండియా జోనల్ డైరెక్టర్ ఎ. రామకృష్ణ గర్శకుర్తి గ్రామానికి వెళ్లి శ్రీధర్ తల్లిదండ్రులైన మిట్టపెల్లి దేవమ్మ- పర్శరాములును కలిసి అభినందించారు. పేద కుటుంబానికి చెందిన శ్రీధర్ ఈ స్థాయికి చేరడానికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను కొనియాడారు.

# 80వేల పుస్తకాలు చదివిన కెసిఆర్ కు ఏ కాలం ఎప్పుడొస్తుందో తెలియదా!

కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందన్నారు
ప్రజల్లో బాగా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి
కెసిఆర్ సూచనలు ప్రజలకు ఉపయోగపడతాయంటే నూరు శాతం అమలుచేస్తాం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 2 : 'అధికారం కోల్పోయాక తెలంగాణలో రైతులున్నారన్న స్పృహ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు రావడం సంతోషకరం. ఆయనకు రైతులు గుర్తొచ్చినందుకు, గుర్తు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభినందిస్తున్నా'నని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోల్పోకపోయి ఉంటే, కిందపడి కాలికి చికిత్స జరిపించుకుని ఉండకపోతే, కూతురు కవిత జైలుకు వెళ్లి ఉండకపోతే కెసిఆర్ మనకు కనిపించి ఉండకపోవచ్చునని రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. సామాన్య మానవుడిగా ఆయనపట్ల తమకు సానుభూతి ఉందన్నారు. ఆయన వ్యవహరించిన తీరు మాత్రం ఆక్షేపణీయమన్నారు. కాంగ్రెస్ తోనే కరవు వచ్చిందన్న కేసీఆర్ మాటలకు రేవంత్ అభ్యంతరం తెలిపారు. 80వేల పుస్తకాలు చదివిన కెసిఆర్ కు వానాకాలం, చలికాలం ఎప్పుడొస్తాయో తెలియదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం డిసెంబర్లో వచ్చిందని, వానాకాలంలో వానలు పడకపోవడం వల్లే ప్రస్తుతం కరవు పరిస్థితి నెలకొందని చెప్పారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం పోవాలని కెసిఆర్ అనుకోవడాన్ని రేవంత్ తప్పుపట్టారు. పదేళ్ల అధికారంలో ఉన్నకేసీఆర్ కు అదేం కోరిక అని ప్రశ్నించారు. గతంలో తామెప్పుడూ ఆయన అధికారం పోవాలని కోరుకోలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ బాగా పనిచేయాలని, ప్రజల్లో బాగా తిరగాలని రేవంత్ అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. కెసిఆర్ సూచనలు ప్రజలకు ఉపయోగపడతాయంటే నూరు శాతం తమ ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. 100 రోజుల్లోనే ప్రభుత్వం విఫలం చెందిందని, కూలాలని అనుకోవడం సరికాదన్నారు.మీడియా మిత్రులు గతంలో తమకు సహకరించిన విధంగానే ఇండియా కూటమి విజయానికి కూడా సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు.

# 6న తుక్కుగూడ లో కాంగ్రెస్ 'తెలంగాణ జనజాతర'సభ

-తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన సిఎం రేవంత్ రెడ్డి



రంగా రెడ్డి ఏప్రిల్ 2 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అంతేకాక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలంలో భూగర్భ జలాలు పడిపోయాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నింట నీళ్లు డెడ్ స్టోరేజ్కు వెళ్లపోయాయన్నారు. వర్షాకాలంలో వానలు రాక భూగర్భ జలాలు పడిపోయాయన్నారు.రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఈ నెల 6వ తారీఖున సాయంత్రం 5.00 గంటలకు 'తెలంగాణ జనజాతర' సభ నిర్వహించనున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రియాంక గాంధీ ఇక్కడే ఆవిష్కరించనున్నట్లు రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అది తెలంగాణ గడ్డ మీద విడుదల కాబోతోందని గర్వంగా ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే హాజరుకానున్నారని, జాతీయ మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని ప్రకటించారు. అందులో ఐదు గ్యారంటీలు ఉంటాయన్నారు. గతంలో ఆరు గ్యారంటీలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలోనే ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.త్రాగు నీరు, సాగు నీరు, విద్యుత్తు, పరిశ్రమలకు తమ ప్రాధాన్యత అని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతానికి త్రాగు నీటికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే ఇప్పుడు నీళ్లు తక్కువగా ఉన్నాయన్నారు.

# కోర్టుకు అక్షరాలా 1460 కోట్ల రూపాయలు జరిమానా చెల్లించిన ట్రంప్



న్యూ డిల్లీ ఏప్రిల్ 2 : అమెరికా అధ్యక్ష పీఠాన్నిరెండోసారి దక్కించుకునేందుకు పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్ కోర్టుకు భారీ మొత్తంలో బాండ్ సమర్పించారు. తద్వారా తనకు విధించిన 454 మిలియన్ డాలర్ల జరిమానా విషయంలో కోర్టు తదుపరి చర్యలు తీసుకోకుండా జాగ్రత్త పడ్డారు. ఇంతకీ ట్రంప్ కోర్టుకు సమర్పించిన బాండ్ విలువ ఎంతంటే అక్షరాలా 1460 కోట్ల రూపాయలు (175 బిలియన్ డాలర్లు).ట్రంప్ తన ఆస్తుల విలువను ఎక్కువగా చూపించి బీమా సంస్థలను, బ్యాంకులను బురిడీ కొట్టించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

న్యూ యార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ వేసిన ఈ కేసులో ట్రంప్ కు కోర్టు 454 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. దీనిపై అప్పీలుకు వెళ్లాలంటే కోర్టు హామీ కింద 175 మిలియన్ డాలర్లు బాండ్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. పైకోర్టులో ట్రంప్ దోషిగా తేలితే ఈ డబ్బు ఆయనకు తిరిగిరాదు సరికదా కింది కోర్టు విధించిన 454 మిలియన్ డాలర్లనూ చెల్లించవలసి ఉంటుంది.

# దొడ్డి కొమురయ్య మన ఆత్మ గౌరవ ప్రతీక



హైదరాబాద్,ఏప్రిల్ 02 : నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు, ఆత్మ గౌరవ పతాకను ఎగురవేసేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన త్యాగాన్ని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన నుంచి విముక్తి పొంది ప్రజా పాలన ఏర్పడేందుకు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం చిర స్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, ఈ క్రమంలోనే పేద కుటుంబాలకు రెండొందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. నియంతృత్వ పాలన నుంచి విముక్తికి సాగిన సాయుధ పోరాటం, సాయుధ పోరాట యోధుల నుంచి స్ఫూర్తిని పొంది వారి ఆశయమైన ప్రజా పాలన సాగిస్తున్నామని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలకు విలువనిస్తూ, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించామని,

మంత్రివర్గం మొదలు అన్ని నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు ఏమీ పాలుపోవడంలేదు

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు ప్రధాన నరేంద్ర మోడీ



రుద్రపూర్ ఏప్రిల్ 2 : బిజెపి కనుక మూడో సారి అధికారంలోకి వస్తే 'అగ్గి మీద గుగ్గిలమే' అంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. ఉత్తరాఖండ్ కు చెందిన ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని రుద్రపూర్ నుంచి ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని మొదలెడుతూ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు ఏమీ పాలుపోవడంలేదు. అన్ని చోట్ల నుంచి కాంగ్రెస్ ను తుడిచివేయాలని మోడీ అన్నారు.కాంగ్రెస్ షెహజాదా(రాహుల్ గాంధీ) మరో సారి మోడీ ప్రభుత్వం వస్తే దేశంలో అగ్గి రాజుకుంటుందని హెచ్చరించారు. వారు అధికారం కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో అగ్గి వగైరా మాట్లాడుతున్నారని ప్రధాని అన్నారు.

వారిని ఇలాగే వదిలేస్తారా? వారిని మీరు శిక్షించరా? వారి పార్టీ దేశాన్ని అస్థిరం వైపుకు, అరాజకం వైపుకు నెట్టాలనుకుంటోందని విమర్శించారు.ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో ఆదివారం రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ మ్యాచ్ ఫిక్సింగ్ ద్వారా బిజెపి ఎన్నికల్లో గెలిస్తే మొదట రాజ్యాంగాన్ని మార్చేస్తుంది. తర్వాత దేశాన్ని నిప్పుల కుంపటి చేస్తుంది అన్నారు. ఇదిలావుండగా అవినీతికి వ్యతిరేకంగా తమ చర్యలు కొనసాగుతాయని ప్రధాని నరేంద్ర మోడీ వాగ్దానం చేశారు. 'అవినీతిపరులు జైలుకు వెళ్లాలని మీరు కోరుకోరా, అవినీతిపరులు నన్ను తిడుతున్నారు, బెదిరిస్తున్నారు.

కానీ వారు నన్ను వంచలేరు. ప్రతి అవినీతిపరుడిపై చర్య తీసుకోవడం జరుగుతుంది' అంటూ మోడీ తెలిపారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జెఎంఎం నాయకుడు హేమంత్ సోరేన్ వేర్వేరు అవినీతి కేసుల్లో అరెస్టయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖలు చేయడం గమనార్హం. బిజెపిని గెలిపించి, తమని మరింత బలోపేతం చేస్తే దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మలుస్తామని ఆయన తెలిపారు. 'మోడీ గ్యారంటీ అంటే గ్యారంటీని నెరవేర్చడమే' అని ఆయన అన్నారు.

# రాందేవ్ బాబాకు కోర్టు అక్షింతలు!

న్యూ డిల్లీ ఏప్రిల్ 2: ప్రముఖ యోగా గురువు రామ్ దేవ్ బాబా, పతంజలి ఆయుర్వేద సంస్థ బాలకృష్ణ మంగళవారం సుప్రీంకోర్టు ఎదుట హాజరయ్యారు. తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు విచారణను చేపట్టిన సుప్రీంకోర్టు, తమ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు వారిద్దరిపైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము చేపట్టే చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. క్షమాపణలు తెలియజేస్తూ రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ పై వ్యాఖ్యానిస్తూ వారి క్షమాపణలపట్ల తాము సంతృప్తి చెందలేదని కోర్టు పేర్కొంది. దీంతో కోర్టుకు వ్యక్తిగతంగా వచ్చి క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ కోర్టుకు తెలియజేశారు. పతంజలి ఆయుర్వేద సంస్థ ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తోందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో కేసు దాఖలు



చేసింది. ఈ కేసు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ పద్ధతి తగదంటూ పతంజలి సంస్థను మందలించింది. ఇకపై అసత్య ప్రకటనలు ఇవ్వరాదని ఆదేశించింది.

అయినా ఆ హామీని ఉల్లంఘించారు. దీంతో వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలంటూ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయవ్యవస్థ పట్ల తమకు గౌరవం ఉందని పేర్కొంటూ పతంజలి సంస్థ క్షమాపణలు తెలియజేసింది. తాజాగా రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ మంగళవారం కోర్టుకు హాజరయ్యారు.

# ఛత్తీస్ గఢ్ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్ గఢ్ ఏప్రిల్ 2 : ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లా కొర్చెలి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా, పలువురు పోలీసులు, మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం. అటవీ ప్రాంత్రం మావోయిస్టుల కోసం భద్రతా సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తుండగా ఉదయం మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు కాల్పులు జరిపారు. ఘటనా స్థలంలో భారీగా మందుగుండు సామాగ్రి, ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పెన్షన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వం పలు మార్గదర్శకాలను జారీ

అమరావతి ఏప్రిల్ 2 : ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గత రెండు రోజులుగా పెన్షన్ల పంపిణీ విషయంలో అధికార వైసీపీ, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధమే నడుస్తోంది. వలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణీ చేయొద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అలాగే ఎన్నికల విధుల్లో కూడా వలంటీర్లు పాల్గొనవద్దని ఈసీ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పెన్షన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది.దీనిలో భాగంగానే పెన్షన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వం మంగళవారం నాడు పలు మార్గదర్శకాలను జారీ చేసింది.



ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేసింది. రేపటి నుంచి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశించింది. దివ్యాంగులు, వృద్ధులు, వికలాంగులు, రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మిగతా వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో పంపిణీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేసింది.మూడు రోజుల పాటు గ్రామ, వార్డు, సచివాలయాల్లో పంపిణీ చేయాలని సూచించింది. ఆ తర్వాత నేరుగా ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించింది. సచివాలయాల వెల్ఫేర్ సెక్రటరీలు, పంచాయతీ అధికారులకు పెన్షన్లు డ్రా చేసేందుకు, పంపిణీకి ఆథరైజేషన్ లెటర్లు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ విడుదల చేశారు.

# సంపాదకీయం

## చట్టసభల్లో రైతు ప్రాతినిధ్యమేది?


భారతీయుల ప్రధాన వృత్తి వ్యవసాయం. దేశ జనాభాలో సుమారు 60% మంది వ్యవసాయం లేదా దాని అనుబంధ పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్నారు. అయితే ప్రభుత్వ పాలనా పరంగా అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్న రంగం కూడా అదే. వ్యవసాయాన్ని, రైతుల ఆర్థిక పరిస్థితులను ఒక పరిపూర్ణ ప్రణాళిక ద్వారా మెరుగుపరచకుండా క్షతగాత్రుడికి బ్యాండేజి కట్లు కట్టినట్లు అరకొర పథకాలతో ఎన్నికల్ని దాటేందుకు మాత్రమే ప్రతి ప్రభుత్వం ఆలోచిస్తోంది. రైతులకు అవసరమైన విత్తనాల, ఎరువుల ధరలు పెరగని సంవత్సరం లేదు. నకిలీ మందుల బెడద తీర్చేవారు లేరు. మద్దతు ధర కాగితాలకే పరిమితం. నకిలీ విత్తనాలు, పెస్టిసైడ్స్ అమ్మే, పంటను కొనే వ్యాపారుల చేతుల్లో రైతులు నిండా మునుగుతున్నారు.ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా అమాయక రైతులకు వాటి ప్రయోజనం దక్కడం లేదు. వ్యవసాయం శాఖ నుండి ఎలాంటి శిక్షణ, రక్షణ లేక దిక్కులేని పరిస్థితుల్లో బతుకుతున్నారు. దీనికి ప్రధాన కారణం చట్ట సభల్లో రైతు ప్రతినిధులకు తగిన స్థానం లేకపోవడమే అనుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లోంచి వచ్చిన అగ్ర వర్ణాల నేతలందరూ తాము రైతులమే అని చెప్పుకుంటారు. కానీ వారంతా వందల ఎకరాల భూస్వాములే తప్ప సాగు కష్టనష్టాలను ఎదుర్కొంటున్న రైతులు కాదు. ఇంకా చెప్పాలంటే భూమికి యజమానులై వేలాది కౌలు రైతుల ఉసురు పోసుకుంటున్నవారని కూడా చెప్పవచ్చు. భూమి ఉన్నందుకు రైతుబంధు తీసుకుంటున్నాం, అందులో తప్పేంటి అని నిర్లజ్జగా వాదించే నాయకులను మనం చూస్తున్నాం. తెర వెనుక కౌలు రైతుల అరగోసకు తామే కారణమని తెలిసీ దాస్తున్న సత్యమిది. అందరూ రైతు కుటుంబం నుంచి వచ్చామని చెప్పుకున్నా నాగలి పడుతున్నవారు మాత్రం కాదు.

వ్యవసాయిక కుటుంబాల్లోంచి వచ్చిన రాజకీయ నాయకులంతా కాంట్రాక్టుల్లో, రియల్ ఎస్టేట్ దందాల్లో, వ్యాపారాల్లో, న్యాయవాద వృత్తిలో స్థిరపడి భారీగా ఆదాయాన్ని పొందుతున్నవారే. వారిని రైతు ప్రతినిధిగా లెక్కించలేము. రైతుల కోసం ఉద్యమాలు చేపట్టేవారు, చట్ట సభల్లో వారి సమస్యలపై గట్టిగా ప్రశ్నించేవారు మాత్రమే రైతు ప్రతినిధులుగా పరిగణింపబడతారు. ఈ రోజుల్లో ఏ పార్టీ తరపున గెలిచినా చట్ట సభల్లో రైతుల పక్షాన గట్టిగా గొంతెత్తేవారు, ప్రభుత్వ నిర్ణయాలను నిలదీసేవారు, నిరసన తెలిపేవారు పూర్తిగా కరువయ్యారు. అందుకే దేశంలో రైతు బతుకు కేవలం వ్యాపారవేత్తల లాభాలకు బలవుతోంది. పార్టీకి ఆర్థికంగా సాయపడేవారి కోరిక మేరకు బడ్జెట్ తయారు చేయడంతో పాటు, చట్టసభల్లో ఉన్న సభ్యులకు సాగు బాధలు స్వయంగా తెలియకపోవడం వల్ల వారి పట్ల తేలికభావం ఏర్పడింది. పైగా ఉన్నత వర్గాలకు చెందిన వారికి శ్రమ జీవులపై సానుభూతి ఉండకపోవడంతో పేదల అవసరాల పట్ల వారికి నిరాసక్తి ఉంటుంది.అందుకే చట్టసభల్లో రైతు కష్టాలను తెలపడానికి అందులో సభ్యులుగా రైతులు లేదా రైతు ఉద్యమ నేతలు ఉండాలి. అయితే ఈ రోజుల్లో ఏ పార్టీ వారికి టికెట్ ఇచ్చే ఆలోచనలో లేదు. వారు స్వయంగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవు. జంప్ జిలానీలకు టికెట్లు సర్దే విషయంలో తలమునకలైన పాలక పార్టీలకు కనీసం ఒకరిద్దరినైనా రైతుల పక్షాన సభలో కూచోబెడదామన్న ఇంగితం లేదు. రాజ్యసభ, విధానమండలి కూడా పార్టీలని మేపేవారితోనే నింపుతున్నారు. పార్టీల మారడం కూడా సంఘసేవ అని చెప్పుకొనే స్థాయిలో మనవాళ్లున్నారు. ప్రస్తుత తెలంగాణ విధాన మండలిలో ఒక్క రైతు ప్రతినిధి కానరాడు. జనాభాలో సగం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయం తరపున చట్టసభల్లో కనీసం 10 శాతమైనా లేకపోవడం మన దౌర్భాగ్యం.ఒకప్పుడు రైతుల సమస్యలపై అవగాహన కలవారిని వ్యవసాయశాఖ మంత్రిగా ఎంపిక చేసేవారు. సుదీర్ఘ రాజకీయ జీవితం గల వడ్డే శోభనాధీశ్వరరావు వ్యవసాయం మంత్రిగా సభలో రైతుల గురించి పక్షపాతం లేకుండా మాట్లాడేవారు. కోనేరు రంగా రావు పేదలకు భూపంపిణీ విషయంలో ఆనాటి ప్రభుత్వానికి విధివిధానాలు రూపొందించి అందించారు. రైతు నేపథ్యం గల జువ్వాడి చొక్కా రావు తెలంగాణలో సాగు, తాగు నీటి పారుదల సౌకర్యాలకై ఎంతో కృషి చేశారు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఆయన పేరు పెట్టారు. వ్యవసాయ మంత్రిగా పని చేసిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యవసాయంలో డాక్టరేట్ చేసి పాఠాలు కూడా చెప్పా రు. చట్ట సభ్యుడిగా ఆయన ఎన్నో వ్యవసాయ సంస్కరణల కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. యలమంచిలి శివాజీ రాజ్యసభలో, బయటా రైతు శ్రేయోభిలాషిగా కృషి చేశారు. వ్యవసాయ పద్ధతులపై సాధికారిత గల రైతునేత ఆయన.గత పదేళ్లుగా పార్లమెంట్‌లో రైతు నేపథ్య ప్రజా ప్రతినిధుల సంఖ్య తగ్గిపోతోంది.వందకు పైగా గ్రామీణ జీవితాల్లోంచి వచ్చిన సభ్యులు ఉండే లోక్‌సభలో ఇప్పుడు కేవలం 38 మంది మాత్రమే వ్యవసాయం కుటుంబాల్లోంచి వచ్చినవారున్నారు. 40 % సభ్యులు తమ అఫిడవిట్‌లో సాగు భూమి కలిగి ఉన్నా అది కేవలం స్థిరాస్తిగానే లెక్కించాలి. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ నికార్సయిన రైతు పక్షపాతి. నెహ్రూ ప్రతిపాదించిన సామూహిక వ్యవసాయ పద్ధతిని ఆయన వ్యతిరేకించి రైతుకు భూమిపై హక్కు ఉండాలని కృషి చేశారు. ఆయన సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. ఆయన జన్మదినాన్ని కిసాన్ దివస్‌గా ప్రకటించారు. దేవీలాల్, అజిత్ సింగ్ కూడా వ్యవసాయ శాఖా మంత్రులుగా తమ ముద్ర వేశారు.

అయితే వీరితో పోల్చదగ్గ నేతలెవరూ ప్రస్తుతం చట్టసభల్లో లేరు. రైతు పక్షాన నిలబడాలనే నిబద్ధత పూర్తిగా లోపించింది. ప్రస్తుతం రైతుల సంస్థలపై ఉద్యమిస్తున్న వారెవరూ ఎన్నికల్లో నిలబడి గెలిచే అవకాశం లేదు. వారిని ఏ పార్టీ కూడా తమ అభ్యర్థులు ప్రకటించేందుకు సిద్ధంగా లేవు.యుపిలో రైతుల కరెంటు బిల్లు, నీటి బిల్లు తగ్గించాలని పోరాడిన దివంగత రైతు నాయకుడు మహేంద్ర సింగ్ టికాయత్ రెండు పర్యాయాలు అసెంబ్లీకి పోటీ చేసినా గెలుపు ఆయన్ని వరించలేదు. మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకొనేలా కేంద్రం మెడలు వంచిన రైతు నేత రాకేష్ టికాయత్ 2007లో అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. హక్కులనేత యోగేంద్ర యాదవ్ కూడా ఆప్ తరపున 2014 లో పార్లమెంటుకు పోటీచేసి గెలవలేకపోయారు. ఇలా నేటి ఎన్నికల పర్వంలో రైతు నేతలు నెగ్గుకు రాలేకపోతున్నారు. పార్టీలు నిజమైన రైతు పక్షపాతులకు టికెట్ ఇవ్వకపోవడం, నిలబడ్డవారిని జనం గెలిపించుకోకపోవడం వల్ల చివరకు రైతుల గురించి చట్టసభల్లో ప్రశ్నించేవారు లేకుండా పోతోంది.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా

ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హెూర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 %--% జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు.అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు.1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు.బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్ల దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు



మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది.1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం.మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పొతే నిర్దాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు.భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయస్సులో మృతి చెందారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఇండియా'కు జెఎన్‌యు విజయం స్ఫూర్తి

ప్రస్తుత ఎన్నికల్లో 400కు పైగా లోక్‌సభ సీట్లు గెలుచుకుని రికార్డు సృష్టిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం ప్రచారం చేస్తున్నా క్షేత్ర స్థాయి వాస్తవాలు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. నాలుగైదు సీట్లకు మించి ప్రభావం లేని పార్టీలతో సైతం పొత్తు కోసం ఆరాటపడుతూ ఉండటం గమనిస్తే ఈ ఎన్నికల్లో ప్రతి సీటు కూడా ఎంతో విలువైనది అన్నట్లుగా వ్యవహరించడం కనిపిస్తున్నది. పలు జాతీయ సంస్థలు నిర్వహించిన సర్వేలలో ముఖ్యంగా ఉపాధి అవకాశాలు సన్నగిల్లిపోవడం పట్ల, అత్యధిక ప్రజల ఆదాయాలు పడిపోతూ ఉండటం పట్ల, ధనిక పేదల మధ్య అగాధం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోతూ ఉండటం పట్ల ప్రజలలో తీవ్ర నిరాశా నిస్పృహలు నెలకొన్నట్లు స్పష్టం అవుతుంది. అయినప్పటికీ తిరిగి మోడీ మరోసారి ప్రధాని కాగలరని ప్రతిపక్ష నేతలు సైతం పరోక్షంగా అంగీకరిస్తుండటం కనిపిస్తున్నది. 'ఇండియా నుండి భారత్' యాత్రను గత రెండు నెలలుగా జరుపుతూ దేశ వ్యాప్తంగా ప్రజల నాడి తెలుసుకోవడం కోసం పర్యటిస్తున్న ప్రముఖ జర్నలిస్టు, రచయిత, సి ఓటర్ కార్యనిర్వాహక డైరెక్టర్ సుతాను గురు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఈ విషయమై ఆసక్తికర అంశాలు తెలిపారు. ప్రతిపక్షాల బలహీనతలే అందుకు ప్రధాన కారణంగా స్పష్టం చేశారు. ప్రజలు మోడీ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నప్పటికీ ప్రతిపక్షాలు వారి విశ్వాసం పొందే ప్రయత్నాలు చేయలేకపోతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రతికూల అంశాలు, ప్రభుత్వ వైఫల్యాలను మాత్రమే పట్టుకొని వేలాడుతూ ప్రజలలో ఓ సానుకూల భరోసా కల్పించే ప్రయత్నం చేయలేకపోతున్నాయని, మరోవంక ప్రధాని మోడీ భవిష్యత్తు పట్ల అందమైన కలలను ప్రజల ముందుంచగలుగుతున్నారని పేర్కొన్నారు.

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేస్తామనో, 2047 నాటికి 'వికసిత భారత్'గా మలుస్తామనో సాధారణ ప్రజల దైనందిన జీవితాలపై ఎటువంటి ప్రభావం చూపలేని అంశాలను అందంగా ముందుంచుతున్నారని గుర్తు చేశారు.దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాల్లో పలు ప్రభుత్వాలు విజయవంతంగా అమలు పరుస్తున్న పలు సంక్షేమ పథకాలను మొదటిసారిగా ఉత్తరాది రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు పరచడం కూడా ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి ప్రభంజనానికి కారణమని తెలిపారు. అయితే దక్షిణాదిన అటువంటి పథకాలు కొత్తవి కాకపోవడం తో ఇక్కడ బిజెపి తగు ప్రభావం చూపలేకపోతున్నట్లు చెప్పారు. కాంగ్రెసేతర పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ మినహాయించి మరెక్కడా బిజెపి ఆధిపత్యం పొందలేకపోతున్నది. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాలలో బిజెపి ఎదిగే ప్రయత్నాలు ఫలించడం లేదు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో బిజెపి బలమైన పక్షంగా ఎదిగినా కాంగ్రెస్, సిపిఎం లను మట్టికరిపించి ఆ స్థాయికి చేరుకోగలిగింది. కానీ అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ను మాత్రం దెబ్బకొట్టలేకపోతున్నది. అందుకనే తెలంగాణ, కర్నాటక వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పై కన్నా ప్రాంతీయంగా బలంగా ఉన్న బిఆర్ఎస్, జెడిఎస్‌లను ఉనికి కోల్పోయే విధంగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బిజెపి ఎంతగా బలం పుంజుకొంటున్నా సీట్లు గెల్చుకొనే పరిస్థితి కనిపించడం లేదు. తమిళనాడులో బిజెపి రెండంకెల శాతం ఓట్లు పొందనున్నట్లు వస్తున్న కథనాలను ప్రస్తావిస్తూ అదంతా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణామలైను ఓ గొప్ప నాయకుడిగా మీడియా చేస్తున్న సృష్టి ఫలితమే అని సుతాను గురు స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నట్లు తెలిపారు. దేశంలో బిజెపి పాలనపట్ల ప్రజలలో వ్యతిరేకత పెరిగితే సగానికి పైగా సీట్లలో బలమైన ప్రత్యర్థిగా ఉన్న తాము పెద్ద ప్రయత్నం చేయకుండానే అధికారంలోకి వస్తామనే మితిమీరిన ధీమాతో తప్పులమీద తప్పులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది.

ముఖ్యంగా పార్టీలో ఎటువంటి అధికార హోదా లేకుండా రాహుల్ గాంధీ 'వీటో పవర్' అనుభవించడాన్ని ప్రజలు హర్షించలేకపోతున్నారు. పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిపినా తమ కీలు బొమ్మగా వ్యవహరించే నేతను ఎన్నుకోవడం ద్వారా సంస్థాగతంగా పార్టీ క్రియాశీలం కాకుండా అడ్డుకొన్నట్లయింది. అధ్యక్ష పదవికి గాంధీ కుటుంబాన్ని ఎదిరించి పోటీపడిన శశిథరూర్ 1700కు పైగా ఓట్లు తెచ్చుకోవడం గమనిస్తే స్వతంత్ర నిర్ణయాలు తీసుకొనే నాయకుడి అవసరాన్ని పార్టీ శ్రేణులు గుర్తిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఆ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని, శశిథరూర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే రాజకీయ పరిస్థితులు భిన్నంగా ఉండేవి. జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రధాని మోడీని దీటుగా ఎదుర్కోగల మేధాసంపద ఉండటమే కాకుండా, అంతర్జాతీయ వ్యవహారాలలో మంచి అనుభవం గల నేత కూడా కావడం గమనార్హం. 'ఇండియా' కూటమి ఏర్పాటు సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థిని నిలబెట్టాలని సూత్రప్రాయంగా అక్టోబర్ 1న నిర్ణయించారు. ఆ మేరకు ఓ నెల రోజులలో భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాట్లు పూర్తి కావాలని నిర్ణయించారు. కానీ ఆ దిశలో ప్రయాణం చేయకుండా కీలకమైన కాంగ్రెస్ అడ్డంకులు కల్పిస్తూ రావడంతో ఈ కూటమి చెల్లాచెదురైంది. మరోవంక, బిజెపి ఎత్తుగడలకు తల్లడిల్లిపోతున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీలో 'లెఫ్ట్ కంచుకోట'గా పేరొందిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘానికి వారం రోజుల క్రితం జరిగిన ఎన్నికల నుండి ఓ గుణపాఠం గ్రహించాలి. ఐదేళ్ల విరామం తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వ్యూహాత్మకంగా ఈ ఎన్నికలు జరిపారు. ఈ ఎన్నికల్లో ఎబివిపి విజయం సాధిస్తుందనే భరోసాతోనే ఎన్నికలు జరిపారు. ఎబివిపి విజయం సాధిస్తే లెఫ్ట్ చివరి స్థావరం కూడా బద్దలైపోయిందని, ఇక దేశంలో తమకు తిరుగులేదని సంకేతం ఇవ్వాలని బిజెపి రంగం సిద్ధం చేసుకుంది. ఓట్ల లెక్కింపులో మొదట్లో ఎబివిపి అభ్యర్థులు ముందంజలో ఉండటంతో టివి ఛానల్స్‌లో విజయోత్సవాలు ప్రారంభం అయ్యాయి.

అయితే, అర్ధరాత్రి అయ్యేసరికి లెఫ్ట్ కూటమి ఘన విజయం సాధించడంతో ఇవన్నీ మూగబోయాయి. ఈ మధ్య కాలంలో అక్కడ ఎబివిపి బలం పుంజుకోవడం, యూనివర్సిటీ వ్యవహారాలపై పట్టు సాధించడం జరిగింది. లెఫ్ట్ వెనుకంజ వేస్తూ వస్తోంది. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ పదవికి పోటీ చేసిన ఓ విద్యార్థిని గతంలో ఎప్పుడో బహిష్కరణకు గురైందని చూపుతూ పోలింగ్‌కు కొద్దీ గంటలకు ముందు, తెల్లవారుజామున 2 గంటలకు ఆమె నామినేషన్ చెల్లదని యూనివర్సిటీ ప్రకటించింది. దాని తో ఆమెకు కోర్టుకు వెళ్లి స్టే పొందే అవకాశం కూడా లేకుండా పోయింది. ఇక ఎబివిపి అభ్యర్థి దాదాపు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పరిస్థితి నెలకొంది. అయితే లెఫ్ట్ కూటమి అప్పటికప్పుడు మేల్కొని, పోటీలో ఉన్న ఓ అంబేద్కర్ వాదంకు చెందిన అభ్యర్థికి మూకుమ్మడిగా మద్దతు తెలపడం ద్వారా ఎబివిపి అభ్యర్థిని ఓడించారు. ఈ విధంగా ప్రతిపక్షాలు ఉమ్మడిగా వ్యూహాత్మకంగా అడుగులు వేసే ప్రయత్నం నేడు దేశంలో కనిపించకపోవడం బిజెపికి ఎదురు లేకుండా చేస్తున్నది. పైగా, ఇదే సమయంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన విధానం ఉన్నత విద్యావంతులైన యువతలో ప్రతికూల ప్రభావం చూపిం ది. ఎబివిపి అభ్యర్థుల ఓటమిలో ఈ అంశం కూడా కీలకంగా మారినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఈనాడు బిజెపిని వేధిస్తున్న మరో సమస్య ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న నేతలకు మించి, ప్రత్యర్థి శిబిరంలో నేతలకు ఎక్కువగా ప్రజాదరణ లభిస్తుండటం. ఉదాహరణకు బీహార్‌లో నితీశ్ కుమార్ బిజెపితో చేతులు కలిపి ప్రజల దృష్టిలో పలుచబడ్డారు. నేడు ఆ రాష్ట్రంలో తేజస్వి యాదవ్‌కు ప్రజాదరణ నానాటికీ ఎక్కువగా పెరుగుతుంది. అదే విధంగా మహారాష్ట్రలో బిజెపితో చేతులు కలిపి పదవులు పొందిన నేతలకన్నా ఉద్ధవ్ థాకరే పట్ల సానుభూతి ఎక్కువగా వ్యక్తం అవుతుంది. తమిళనాడులో తాము బిజెపితో చేతులు కలిపిన కారణంగానే రాజకీయంగా చతికిలపడే పరిస్థితి ఏర్పడిందనే అన్నాడిఎంకె నేతలు ఇప్పుడు ఆ పార్టీకి దూరంగా జరిగారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్‌ల ముందు బలహీనమవుతున్న అకాలీదళ్ 'రైతు వ్యతిరేక పార్టీ'గా ముద్రపడిన బిజెపితో చేతులు కలిపేందుకు వెనకాడుతుంది. కర్నాటకలో తమ రాజకీయ ఉనికి కోసం బిజెపితో చేతులు కలిపిన జెడిఎస్ కారణంగా బిజెపి ఏమేరకు లాభపడగలదో చూడాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును బెదిరించి నోటా కన్నా తక్కువ ఓట్లు మాత్రమే ఉన్నప్పటికీ అత్యధికంగా ఎంపి, ఎంఎల్ఎ సీట్లు పొందినప్పటికీ అటువంటి బెదిరింపులకు ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ లొంగకపోవడంతో అక్కడ పొత్తు సాధ్యం కాలేదు. ఎన్నికల బాండ్ల వ్యవహారం తర్వాత బిజెపి సైతం అన్ని రాజకీయ పార్టీల మాదిరిగా ఓ అవినీతి పార్టీగా స్పష్టమైంది. అయితే, అవినీతిని ఎన్నికలలో ఓ అంశంగా ప్రజలు గుర్తించడం ఎప్పుడో మరచిపోవడంతో ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం లేదు. ఎన్ని బలహీనతలున్నప్పటికీ ప్రతిపక్షాల వైఫల్యాలు బిజెపికి కొండంత అండగా నిలుస్తున్నాయి.

# వెంటాడే విధ్వంసకర అదృశ్య దయ్యం మందుపాతరలే !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ సరిహద్దుల్లో శత్రు సైన్యం, చొరబాటు దారులు, ఉగ్రవాదుల చొరబాట్లను నిరోధించడానికి రక్షణశాఖ వినియోగించే విచక్షణారహిత, ప్రమాదకర, ప్రాణాంతక ఆయుధాలుగా మందుపాతరలకు పేరుంది. మందుపాతరల విధ్వంసానికి శత్రువులు మాత్రమే కాకుండా సామాన్య అమాయక ప్రజలు, సైనికులు కూడా ప్రాణాలు కోల్పోవడం, గాయపడడం, జీవనోపాధులను కోల్పోవడం అనాదిగా జరుగుతున్నది. గత రెండు దశాబ్దాలుగా "యూఎన్ మైన్స్ ఆక్షన్ సర్వీసెస్"విభాగం సామాన్య ప్రజలకు, పీస్‌కీపర్స్, హెల్పర్స్, గాయపడిన అభాగ్యులకు అవగాహనతో పాటు సహాయాన్ని అందజేస్తున్నది. మందుపాతరల భయంకర విధ్వంసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గాయపడిన లేదా చనిపోయిన కుటుంబాలకు చేయూతను ఇవ్వడాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 2005లో ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానించి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ మైన్ అవేర్‌నెస్"ను పాటించుట ఆనవాయితీగామారింది. ఈ ఏడాది అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం-2024 నినాదంగా "ప్రొటెక్టింగ్ లైవ్స్, బిల్డింగ్ పీస్" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

కాలు మోపలేక, జీవనోపాధులు సాగని సరిహద్దు గ్రామాలు:

యుద్ధ సమయాల్లో పాతిన మందుపాతరల వల్ల అక్కడి ప్రజలు కాలు మోపలేక, జీవనోపాధ సాగించలేక నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా దేశ సరిహద్దులు, ప్రచ్ఛన్న యుద్ధ సమయాల్లో ఆయా దేశాల సైనికులు శత్రుమూకలను మట్టుపెట్టడానికి మందుపాతరలు అమర్చడం దశాబ్దాలుగా కొనసాగుతున్నది. అవసరం లేని మందుపాతరలను తొలగించడం, గాయపడిన/ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు చేయూత ఇవ్వడం, సామావడన్య పౌరసమాజానికి మందుపాతరల పట్ల అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. మందుపాతరల పాతిన ప్రదేశాలు వ్యవసాయానికి, ఆవాసాలు ఏర్పరచుకోవడానికి, జీవనోపాధులు సాగించడానికి వీలు కాదని మనకు తెలుసు. ఆ ప్రదేశాల ప్రజలు/పిల్లలు కాలు కదపడానికి, నేలను వినియోగించుకోవడానికి భయపడుతుంటారు.

మందుపాతరలు అత్యధికంగా వినియోగిస్తున్న దేశాలు:

ప్రపంచవ్యాప్తంగా 61 దేశాలు మందుపాతరలను వినియోగిస్తూ ఆయా ప్రదేశాల ప్రజల జీవితాలను, జీవనోపాధులను ప్రభావితం చేస్తున్నారు. 2016లో మందుపాతరల పేలిన ఘటనల్లో 8,600 మంది ప్రాణాలు కోల్పోవడం, వేల మంది గాయపడడం నమోదు అయ్యింది. మందుపాతరలు అత్యధికంగా వినియోగించే దేశాల జాబితాలో ఈజిప్ట్, అఫ్ఘానిస్థాన్, సిరియా, అంగోల, కాంబోడియా, ఇరాక్, సోమాలియా, బోస్నియా, ఇథియోపియా, లిబియా, మొదాంబిక్, సూడాన్, ఇజ్రాయిల్, మయాన్మార్, రష్యా, బ్రెజిల్, ఉక్రెయిన్, కొలంబియా, కాంగో, యూకె, సౌత్ ఆఫ్రికా, యూఎస్‌లు ఉన్నాయి.

పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ భూముల రక్షణ, ఆవాసాల శాంతి, అభివృద్ధి బాటన నడవడం, ప్రాణాలు కోల్పోయిన/గాయపడిన కుటుంబాలకు చేయూత ఇవ్వడం, ప్రజలను రక్షించుకోవడం లాంటి చర్యలను తీసుకుంటూ మందుపాతరల విధ్వంసాన్ని పరిమితం చేద్దాం, ప్రజల ప్రాణాలను కాపాడుకుందాం.

# మాదిగ మంత్రి , మాదిగ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలి

## మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దేపాక రవీందర్



వర్ధన్నపేట ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గాన్ని విస్మరించి 17 పార్లమెంటు స్థానాలకు గాను ఒక్క స్థానానికి కూడా మాదిగలకు టికెట్ కేటాయించక పోవడానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ, మాదిగ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మాదిగల పక్షాన నిలబడాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం( మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 70 నుండి 80 లక్షల జనాభా కలిగినటువంటి ఏకైక పెద్ద కులం అయినా మాదిగ సామాజిక వర్గాన్ని విస్మరించడం అవమానపరచడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని వారన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మాదిగలను ఓటు అడిగే నైతిక హక్కును కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని ఓట్ల పేరుతో మాదిగ గూడెం లకు వచ్చే కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని వారు అన్నారు. మాదిగల ఓట్లతో రాష్ట్రంలో అధికారం చేపట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ నూటికి డెబ్బై శాతం ఓట్లు ఉన్న వాళ్ళను కాదని రెండు మాలలకు ఒకటి బైండ్ల సామాజిక వర్గానికి ఇచ్చి మాదిగల మీద వివక్షత చూపిందన్నారు. కడియం శ్రీహరి రాజకీయ ప్రస్థానం మొత్తం కూడా వరంగల్ జిల్లాలో మాదిగల అణచివేతే ధ్యేయంగా ప్రస్థానం కొనసాగిందన్నారు . ఎస్సీ కోటాలో ఎన్టీ రామారావు దగ్గర నుండి గత ప్రభుత్వం కెసిఆర్ వరకు మంత్ర పదవులను అనుభవిస్తూ మాదిగలను అన్నివేసిన చరిత్ర తనదన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్నటువంటి తాటికొండ రాజయ్య మీద ఆరోపణలనేపంతో తనను పదవి నుండి దించివేసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా నాడు కొనసాగారన్నారు. మొన్న టిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానాన్ని తన కూతురు కడియం కావ్య కు కేటాయించకుంటే తాను టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా కాకుండా కాంగ్రెస్లో జాయిన్ అవుతానని బ్లాక్ మెయిల్ చేసి తన కూతురుకు బిఆర్ఎస్ నుండి టికెట్ తెచ్చుకొని టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి తాటికొండ రాజయ్య ఆరూరి రమేష్ లను ఆ పార్టీ నుండి గెంటేసి తన యొక్క మాదిగల మీద ఉన్నటువంటి ఓర్వలేని తనాన్ని బయటపెట్టారని తెలిపారు. టిఆర్ఎస్ లో గెలవలేం కాంగ్రెసులో గెలుస్తామని చెప్పేసి నేను ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి వస్తా నా కూతురు కడియం కావ్య కు టికెట్ ఇవ్వండి అని చెప్పి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన వేసుకొని అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దుమ్మటి సాంబయ్య సింగపురం ఇందిరా డాక్టర్ రామకృష్ణ జనులు పరంజ్యోతి మొదలగు నాయకులందరి పొట్ట మీద కొట్టి వారి ఆశలను అడియాశలు చేసే విధంగా వారు రాజకీయంలో ఎన్నో ఆశలు పెట్టుకొని పార్లమెంట్ స్థానం కోసం ఎదురుచూసిన వారిని ఆత్మహత్యలు చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కడియం శ్రీహరి గారు మాదిగలను ఎలా అణిచివేయాలో కుట్రపన్నారని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేయండి అని మాదిగ కూడా వస్తే వారిని తరిమికొట్టాలని చెప్పేసి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మాదిగ నాయకుల్లారా ఇప్పటికైనా మేల్కొనండి మనకు విలువ లేని చోట మనం ఉండకుండా మనల్ని కాదనుకున్న వారికి తగిన గుణపాఠం చెప్పడం కోసం పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా అందరం ఏకతాటి మీదికి వచ్చి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని చెప్పేసి వారి హెచ్చరించారు. మూడు పార్లమెంటు నియోజకవర్గం అయినటువంటి నాగర్ కర్నూల్, వరంగల్ పెద్దపెల్లి నియోజకవర్గం ఎవరు గెలుపుకు దగ్గరగా ఉంటే వారిని గెలిపించుకొని మన సత్తా చాటాలని చెప్పేసి మాదిగ జాతికి రవీందర్ విజ్ఞప్తి చేశారు.

# ఏజెన్సీలో అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

## –బోర్లలో చెరువుల్లో నీరు లేక నేర్రలు బారిన పంట పొలాలు





కొత్తగూడ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి ):ఈ ఏడాది ఎండలు దంచికోడుతున్నాయి.మార్చినేల నుండే దంచికొడుతున్న ఎండలు, రోజు రోజుకూ పాతాళానికి పడిపోతున్న భూగర్భ జలాలు.ఈ విపత్కర పరిస్థితుల్లో అన్నదాతలు యాసంగి వరి పంటపై ఆశలు వదిలేసుకున్నారు.ప్రత్యేకంగా చూసుకున్నట్లు అయితే కొత్తగూడ గంగారాం మండలాలలో ఎక్కువ శాతం మంది రైతులు ఖరీఫ్ లోఒక పంట పైనే ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తారు.యాసంగి వచ్చే సరికి ఈ రెండు మండలాల రైతులు కొద్దీ మేరకు పాఖాలా చెరువు కు దగ్గరలో గల గుండం పెల్లి, తిమ్మాపూర్, సాదిరెడ్డిపెల్లి కోనాపూర్, పోగుల్లపెల్లి, కొత్తపెల్లి తదితర గ్రామాలు కొద్దిమేరకు బోర్ల మీద ఆధారపడి యాసంగి పంటలు పండిస్తున్నారు.మిగతా గ్రామాలు కనీసం యాసంగి పంటలు వేద్దాం అన్న నీటి ఆదరణ లేదు.ఈ సంవత్సరం మార్చిలోనే విపరీతంగా ఎండలు కొడుతుండటం తో బోర్లు కాస్త తగ్గిపోయాయి.చెరువులు మొత్తం ఎండిపోయాయి.అయితే ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, డిసెంబర్ వరకు బావులు, బోర్లలో భూగర్భజలాలు సమృద్ధిగా ఉండడం, చెరువులు, వంటి నీటి వనరుల్లో సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉండడంతో రైతులు పెద్ద ఎత్తున మొక్క జొన్న వరిసాగు చేశారు.మార్చి లోనే ఉష్ణోగ్రతలు పెరగడంతో వరి పంటకు ఎక్కువ నీటిని పెట్టాల్సి రావడంతో భూగర్భజలాలు వేగంగా అడుగంటి పోతున్నాయి.ఫలితంగా ఫిబ్రవరి చివరి వారం నుంచి మార్చి మొదటి వారంలోనే చెరువులు,యాసంగి వరి పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.వున్నా బోర్లలో నీళ్లు వస్తాయన్న ఆశతో పలు గ్రామాల్లో వరి మొక్క జొన్న పంట సాగు చేసిన రైతులు తమ కళ్లముందే పంట ఎండిపోతుండడంతో చేసేదేమి లేక కన్నీటిపర్యంతమవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్లో చీడపీడల తాకిడికి వరిసాగు ఆశాజనకంగా లేదని, నష్టాలనే మిగిల్చిందని, ఇక రబీలో,సాగునీటి ఎద్దడితో ఈ ఏడాది వరిసాగు నష్టాలనే మిగల్చనుందని వాపోతున్నారు. నివేదిక ఆధారంగా బాధిత రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. ఈ ఏడాది ఖరీఫ్లో చీడపీడల తాకిడికి వరిసాగు ఆశాజనకంగా లేదని, నష్టాలనే మిగిల్చిందని, ఇక రబీలో,సాగునీటి ఎద్దడితో ఈ ఏడాది వరిసాగు నష్టాలనే మిగల్చనుందని వాపోతున్నారు.ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 4.5 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండగా ఇప్పుడు 6 నుంచి 7 మీటర్ల లోతుకు పడిపోయాయి. ఒక్క నెలలోనే దాదాపు 2 నుంచి 3 మీటర్ల దిగువకు భూగర్భ జలాలు పడిపోవడంతో బావులు, బోర్ల కింద వరిసాగు చేసిన రైతులు పంటపై ఆశలు వదిలేసుకున్నారు.

మార్చి మొదటివారంలోనే భూగర్భ జలాలు పాతాలానికి పడిపోతే ఇక మార్చి చివరివారం, ఏప్రిల్ మొదటివారంలో ఇంకెంత లోతుకు వెళతాయోనన్న కలవరం రైతుల్లో కనిపిస్తోంది.మారుమూల ఏజెన్సీ ప్రాంతలైన కొత్తగూడ గంగారం మండలాలకు చెరువులు పునరుద్దరించి పాఖాలా చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగు నీరు అందించాలని అదేవిదంగా ఏడాది యాసంగి పంట వేసి నష్ట పోయిన రైతులను ఆదుకొని నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరుతున్నారు.

పాఖాలా నుండి ఏజెన్సీ మండలాలకు సాగు నీరు అందించాలి

భూర్కా వెంకటయ్య –(ఏఐకేఎంఎస్ )జిల్లా నాయకులు

కొత్తగూడ గంగారం మండలాలకూ పాకాల చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించి ఏజెన్సీగ్రామాల రైతులను ఆదుకోవాలి. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఉండబడిన బోర్లు చెరువులు అంతా కూడా ఎండిపోతున్నాయి.యాసంగి పంటలు ఎండిపోతున్నాయి.దీంతో రైతులకూ తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్తగూడ గంగారాం మండలాలకూ సాగు నీరు అందించి రైతంగాన్ని ఆదుకోవాలి.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు దరఖాస్తు చేసుకొని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని, ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పౌరులందరికీ సమాన ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. జాతి, కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధి, ప్రగతి ప్రాతిపదికన పనిచేసే ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి ఓటు హక్కు గొప్ప అవకాశం అని చెప్పారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఫామ్ – 6 ద్వారా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యాసంస్థల్లోనూ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు ప్రాధాన్యతను వివరించే వీలుపడుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాల నిండిన వారందరూ మే మూడవ తేదీ వరకు ఓటు హక్కును వినియోగించుకునేలా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కొత్త ఓటర్లు, ముఖ్యంగా యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాత బస్టాండ్ నందు జిల్లా అధికారులు, బి.ఎల్.ఓలు, మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్ చందర్, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, గద్వాల తహసిల్దారు వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, డివైఎస్ఓ ఆనంద్, ఇతర అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ 131వ జయంతి సందర్భంగా అయిజలో వ్యాసరచన పోటీలు

**అయిజ సబ్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా పోస్టర్స్ విడుదల**




అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 131 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యాసరచన పోటీలు అయిజ పట్టణంలోని కాకతీయ స్కూల్ నందు శనివారం 6వ తేదీన 8,9,10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అంబెద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకను నైపుణ్యం ను పెంపొందించే ఇలాంటి ప్రోగ్రాంలను నిర్వహించడం అనేది గొప్ప ఆలోచన విధానం అని ఇలాంటి వాటి వల్ల పిల్లలు మహోన్నతమైన వ్యక్తుల చరిత్రను తెలుసుకుని వారి ఆలోచన విధానాల్లో నడవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తున్నాము అని అన్నారు. అలాగే ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ తీసుకుని ఈ ప్రోగ్రాంలో పాల్గొనేలా పిల్లలను ప్రోత్సహించి పంపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మైనర్ బాబు లోకరాజు, శ్రీకాంత్ నరేంద్ర వర్మ, కాంగ్రెస్ నాయకులు, వి.సుబ్బన్న, అంజి, దేవరాజు బిఆర్ఎస్ నాయకులు, దేవందర్ కాంగ్రెస్ నాయకులు , మహేందర్, నక్క ప్రవీణ్, బుడగ జంగం జిల్లా అధ్యక్షులు మారెప్ప, చిన్న , బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నెగ్గిన అవిశ్వాసం...



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) మల్యాల మండల పరిషత్ అధ్యక్షురాలు మిట్టపల్లి విమలపై పలువురు ఎంపిటిసిలు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన మండల పరిషత్ అధ్యక్ష అవిశ్వాసానికి సంబంధించి మంగళవారం మండల పరిషత్ హాల్లో ఆర్డిఓ పి మధుసూదన్ గౌడ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశానికి మొత్తం 14 మందికి గాను 9 మంది సభ్యులు హాజరయ్యారు అవిశ్వాసం పెట్టిన సభ్యులు హాజరు కావడంతో ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఆర్ ఐ తిరుపతి పాల్గొనగా మల్యాల సబ్ ఇన్స్పెక్టర్ 2 కుమారస్వామి బందోబస్తు ఏర్పాటు చేశారు

# ఇంటి చెత్తను నగరపాలక పారిశుధ్య వాహనాలకు అందించాలి

## – కమిషనర్ వై.మేఘ స్వరూప్.



హైదరాబాద్,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): నగర ప్రజలు పారిశుద్యం మెరుగుకు ఇంటి చెత్తను నగరపాలక పారిశుధ్య వాహనాలకు అందించాలని నగరపాలక సంస్థ కమీషనర్ వై.మేఘ స్వరూప్ పిలుపునిచ్చారు. మంగళవారము నగరంలోని పారిశుధ్య క్షేత్ర స్థాయి పర్యవేక్షణ లో భాగంగా నగరపాలక ఇంచార్జి ప్రజారోగ్యాధికారి, సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు వార్డు పారిశుధ్య కార్యదర్శులతో కలిసి ఒకటవ రోడ్డు నుండి 6 వ రోడ్డు, ఎం.జి.కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్డు, ఆర్.టి.సి బస్టాండు, కమలానగర్, రామ్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. మూడవ రోడ్డు నందు ఇంటింటి చెత్త సేకరణ మరియు కాలువలో పూడిక తీత పనులను పరిశీలించారు.

ప్రతి చిన్న కాలువను సైతం ఎప్పటికప్పుడు డిసిల్టేషన్ జరగాలని ఆదేశించారు, రైల్వేస్టేషన్ మరియు ఆర్.టి.సి బస్టాండు రోడ్డు పై అక్కడక్కడా చెత్త పాయింట్ల లిఫ్ట్ కానీ పాయింట్లను గమనించి వెంటనే సంబంధిత పారిశుధ్య సిబ్బంది చే పాయింట్లను క్లియర్ చేయించారు. నగరప్రజలంతా రోడ్లు,కాలువలో చెత్తను వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించేలా చెర్యలు చేపట్టాలని నగరపాలక పారిశుధ్య అధికారులను ఆదేశించారు.

# అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**



రామగుండం పోలీస్ కమిషనరేట్,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్మడ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ టి. మధు పీసీ .352 గారు అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య లత , కుమారుడు సాయి చరణ్ లకి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) గారు తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ గారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ గారు అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర,ఏ ఓ అశోక్ కుమార్ ,ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హెూం గార్డ్స్ మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.

# బర్ల యాకమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణు



వర్ధన్నపేట ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి):మండలం చెన్నారం గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అడ్వకేట్ బర్ల సహదేవ్ నానమ్మ బర్ల యకమ్మ మరణించగా వారి భౌతిక దేహానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు ఘోషల వెంకన్న పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . వీరి వెంట చెన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజు, గ్రామ సినియర్ నాయకులు అమరాజు స్వామి , బర్ల విజయ్, బర్ల కోటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దీక్షల పేరుతో రాజకీయ గ్రామాలకు తెరలేపి నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



కరీంనగర్,ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): గత ఐదు సంవత్సరాలుగా ఏరోజు కూడ కరీంనగర్ నియోజకవర్గ రైతుల తరుపున పోరాటం చేసింది లేదు.పార్లమెంట్ ఓట్లు దగ్గరకు రాగానే బండి సంజయ్ కి మళ్ళీ దీక్షలు గుర్తుకొచ్చాయి.బండి సంజయ్ కి ఎన్నికలు రాగానే దీక్షలు, మూర్ఛలు, సొమ్మసిల్లి పడిపోడాలు, ప్రజలను రెచ్చగొట్టడాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, బండి సంజయ్ కి వెన్నతో పెట్టిన విద్య లాంటిదే అని.రైతులకు గత పది సంవత్సరాలుగా బిజెపి చేసిందేమీ లేదు పైగా నల్ల చట్టాలు తెచ్చి రైతులను ముంచాలనే ప్రయత్నం బిజెపి చేసింది.ఉత్తర భారత దేశంలో నేటికీ రైతులు ఆందోళనకు దిగుతున్నారు.దీక్షలు చేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర బిజెపిది. రైతులను తొక్కి చంపిన మంత్రికి మళ్ళీ పార్టీ టికెట్ కేటాయించింది భారతీయ జనతా పార్టీ.మొన్నటికి మొన్న రైతుల మీద లబ్బర్ బుల్లెట్ల వర్షం కురిపించింది భారతీయ జనతా పార్టీ.ముందుగా బిజెపి రైతులకు క్షమాపణ చెప్పాలి.బండి సంజయ్ ఎన్ని దొంగ దీక్షలు చేసినా కరీంనగర్ లో బీజేపీకి డిపాజిట్ గల్లంతు అవడం ఖాయం.బండి సంజయ్ అసమర్ధ నాయకుడని ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని మొన్న జరిగిన కరీంనగర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోనే తేటతెల్లమైంది.కాంగ్రెస్ తో కుమ్మక్కైన నీకు అసెంబ్లీలో ఓటమి తప్పలేదు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు వేరు కాదు.

రేవంత్ రెడ్డి ముసుగులో చంద్రబాబు నాయుడు తెలంగాణలో పరిపాలన చేస్తున్నాడని,ఇప్పుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నాడు. అని రేవంత్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మధ్యలో విడదీయరాని బంధం ఉంది.రేవంత్ రెడ్డికి చంద్రబాబు రాజకీయ గురువు అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడేబాయ్ అవుతాడు. ఈ ముగ్గురు వ్యక్తులు ఒకే తాను ముక్కలు.కాంగ్రెస్ ను బిజెపిని తెలంగాణలో వేరుగా చూడలేము రెండు పార్టీల మధ్య సయోధ్య కుదిరించింది చంద్రబాబు నాయుడే.అందుకే రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే ఇక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నార. బిఆర్ఎస్ కు పడే ఓట్లను చీల్చడం కోసమే ఈ రెండు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారు.కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఇక్కడ జరుగుతున్న రాజకీయ సమీకరణల వట్ల అవగాహన చేసుకుంటున్నారు. ఈరోజు రెండు పార్టీలు ఒకటై రైతుల నోళ్లలో మట్టి కొట్టారు మళ్లీ దీక్ష పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం బండి సంజయ్ చేస్తున్నాడు.రైతుల పక్షాన బండి సంజయ్ కి దీక్ష చేసే నైతిక అర్హత లేదు.అనిమొత్తం కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికైనటువంటి నేతల చరిత్రలో అత్యంత పనికిమాలిన ఎంపీ ఎవరు అంటే బండి సంజయ్ మాత్రమే.ఏ ఒక్క రోజు కూడ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం కానీ, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కానీ ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలలో గాని కేంద్రం నుండి రావలసిన నిధుల విషయంలో కానీ ఎంపి బండి సంజయ్ కు ఎన్నడూ కూడ పార్లమెంట్లో మాట్లాడింది లేదు.అందుకే రానున్న ఎన్నికల్లో బండి సంజయ్ కి డిపాజిట్ ను గల్లంత చేయాలని ప్రజలు నిర్ణయంతో ఉన్నారు.మేధావి వర్గానికి సంబంధించిన వినోద్ కుమార్ ని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే తెలంగాణ మరి ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం సర్వతో ముఖ అభివృద్ధి చెందుతుంది. అని ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, తూల భాస్కర్ రావు, జయంత్ తదితరాలు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని నిర్వహించిన గౌడ సంఘ నాయకులు.





కరీంనగర్, ఏప్రిల్02(వుదయం ప్రతినిధి):మంగళవారం స్థానిక అలుగునూర్ బ్రిడ్జిపై ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అదేవిధంగా సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామం పాపన్న గుట్టల వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క గుట్టలను మేము కాపాడుతామని, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేస్తామని అదేవిధంగా నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సర్వాయి పాపన్న గుర్తులను చేరగానివ్వమని అన్నారు, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విరగొని పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను తరించుకుంటూ ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలని అన్నారు... గౌడ కులం లో పుట్టి 12మంది తో మొదలై 12 వేల మంది సైన్యం తో గోల్కొండ కోటను జయించిన యోధుడు అని కొనియాడారు.... ఈ యొక్క కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ కోడూరి పరుశురాం గౌడ్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గొడిశల రమేశ్ గౌడ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ మెంబర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, సల్ల శారద రవి , అలుగునూరు గౌడ సంఘం ప్రెసిడెంట్ పడాల రమేష్ గౌడ్, పరుచుడు బుర లక్ష్మయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి ముంజ సంపత్ గౌడ్ ,బుర్ర విజయ్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్ , సంపంగి అనీల్ కుమార్ గౌడ్, ముంజ మల్లేశ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముంజ శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ స్వామి రెడ్డి,గౌడ సంఘం నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నరు...

# మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించండి ..

## న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు చిట్టిపాటి ,సాదినేని పిలుపు







మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): 2024 మే నెలలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ (ఎస్టి) పార్లమెంటు స్థానం నుండి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణను పోటీకి నిలపామని, ఆయనను గెలిపించాలని CPI(ML ) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సాదినేని వెంకటేశ్వరరావులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు బయ్యారం VBT ఫంక్షన్ హాల్ లో జరిగిన మహబూబాబాద్ జిల్లా స్థాయి పార్టీ ముఖ్య కార్యకర్తల సదస్సులో వారు ప్రసంగిస్తూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రెండు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు కలిసి పోటీచేసిన విషయం అందరికీ తెలిసినదేనని, ఈపార్లమెంటు ఎన్నికలలోనూ కలిసి ఉమ్మడిగా ప్రచార క్యాంపెయిన్ కొనసాగించాలని రెండు పార్టీలు భావించాయని వారన్నారు. కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్ర మోడీ సర్కార్ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష రాజకీయ పార్టీలను, ప్రత్యర్థులను, యితర ప్రజాసంఘాలను, కవులను, కళాకారులను, మేధావులను అణచివేతకు, నిర్బంధానికీ గురిచేస్తున్నదని, దేశంలో విభిన్న మతాలు, జాతులు, తెగలకు చెందిన ప్రజానీకాన్ని బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు సిద్ధాంతం ఆధారంగా చీల్చి, దేశ ప్రజల మధ్య ఆరని చిచ్చు రగుల్చుతున్నదని చిట్టిపాటి, యస్వీలు ఆరోపించారు. ఒక వైపు స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, మరోవైపు దేశ ప్రజానీకాన్ని కాషాయీకరించే ప్రయతనాలలో భాగంగా దేశ చరిత్రను తిరగరాసే దుర్మార్గానికి దిగుతున్నదని విమర్శించారు. దేశ ప్రజలు పుట్టెడు కష్టాలలో, కడగళ్ళలోకి నెట్టబడి దుర్భర, దారిద్ర్య పరిస్థితులలో కొట్టుమిట్టాడుతుంటే ఏమాత్రమూ పట్టించుకోని నరేంద్ర మోడీ బిజెపి సర్కార్ దేశంలో మెజారిటీ మతస్తులైన హిందూ ప్రజలను మతోన్మాదంతో రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని కలలు గంటున్నదని అన్నారు. దేశాన్ని, దేశ ప్రజలను నిత్యమూ వంచనకూ, మోసానికి గురిచేస్తూనే దేశ సంపదను స్వదేశీ కార్పోరేట్ భల్లూకాలకు, సామ్రాజ్యవాదులకు కట్టబెడుతున్న బిజెపిని, దాని మిత్రులను యీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని చిట్టిపాటి యస్వీలు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో పోటీచేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని, తద్వారా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తగిన మద్దతునివ్వాలని వారన్నారు. లిజడ సత్యనారాయణ , శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలంల అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబాద్ పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళీ క్రిష్ణలు ప్రసంగించారు.లి ఈసదస్సులో పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఊకె పద్మ,ఆగబోయిన నర్సక్క,సనప పొమ్మయ్య, మాధంశెట్టి నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేశ్, తుడుం వీరభద్రం,రామగిరి బిక్షం,బట్టు చైతన్య, బోనగిరి మధు,వజ్జ సమ్మక్క,యాదగిరి యుగేందర్, గజ్జి లింగన్న,కొటెం అచ్చన్న,బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య,కొమంరెల్లి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధిహామీ కూలీలకు రేట్లు పెంచాలి

## : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్, ఏప్రిల్02(వుదయం ప్రతినిధి):ఉపాధిహామీ కూలీలు సరైన వేతనం రాక శ్రమ దోపిడీకి గురవుతున్నారని కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధిహామీ పనులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యం,నీడ సౌకర్యం కల్పించడంతో పాటు,ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ పంపిణీ చేయాలని అన్నారు.అలాగే కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాపై క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు.మా సంఘం తరుపున ఉపాదిహామీ కూలీల సమస్యలు తెలుసు కోవడానికి పని ప్రదేశాల దగ్గరికి వెల్లుతే కొన్ని గ్రామాల్లో మెట్లు,ఫిక్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండడం లేదని 12 గంటల వరకు ఉండి మేటి వచ్చిన తర్వాత ఫోటో అప్లోడ్ చేసిన తర్వాత కూలీలు ఇంటికి వెళ్లి పరిస్థితి దాపురించిందని అన్నారు.ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు పనికి ముందు పని అయిపోయిన తర్వాత రెండు సార్లు ఫోటో అప్లోడ్ చేసి పద్ధతిని వేనిక్కి తీసుకోవాలని,వర్షాలు లేక వ్యవసాయేతర భూములు గట్టిగా మారాయని అట్టి ప్రదేశాల్లో కొలతలు పెట్టి కూలీలతో పనులు చేయించడం వల్ల భూమి గట్టిగా ఉండడం వల్ల కొలతల ప్రకారం పనులు చేయక సరైన వేతనం పడక కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని,దీన్ని దృష్టిలో ఉంచుకుని కొలతలు లేకుండా పనులు కల్పించి కూలీలకు దినసరి వేతనం 600 రూపాయలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి,డి ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గంగిపెల్లిశంకర్,నాయకులు బండమీది మల్లారెడ్డి,కవ్వంపల్లి అంజయ్య,రాజవ్వ,లచ్చవ్వ,మాధవి, శైలజ,శోభారాణి,మల్లక్క,రజని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువతను విస్మరించిన బీజేపీ నీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి...

-డ్రగ్స్ గంజాయి భూతాన్ని విద్యార్థులు తరిమికొట్టాలి...

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా విద్యార్థి యువతను విస్మరించారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం తెచ్చారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా విద్యార్థి యువత సిద్ధం కావాలని డ్రగ్స్ గంజాయి విద్యార్థుల యువకుల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నాయని డ్రగ్స్ గంజాయి భూతాన్ని తరిమికొట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు మంగళవారం కోరుట్ల పట్టణ ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు సమీర్ అధ్యక్షతన జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మర్చాయని ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కాకముందే వచ్చే విద్యా సంవత్సరం సంబంధించి అడ్మిషన్లు ప్రచారం నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అధికారుల అండదండలతోనే ప్రైవేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు ప్రచారం చేస్తూ వేలాది రూపాయల అడ్మిషన్ ఫీజులు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని అధికారులు ముందస్తు అడ్మిషన్ల ప్రచారాల హోర్డింగ్స్ నీ తొలగించాలని జగిత్యాల జిల్లాలో డ్రగ్స్ గంజాయి ఇష్టానుసారంగా అంగట్లో సరుకులాగా దొరుకుతున్నాయని పిల్లలు తినే కిరాణా బేకరీ ఆహార వస్తువులలో డ్రగ్స్ గంజాయిని కలుపుతూ వాటికి విద్యార్థులు మత్తుకు బానిస అయ్యేలా చేస్తూ డ్రగ్స్ గంజాయి మాఫియా విద్యార్థి యువత జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారని డ్రగ్స్ గంజాయి సరఫరా చేసే వారిపై పిడి యాక్ట్ లు పెట్టాలని ప్రభుత్వం డ్రగ్స్ గంజాయి సరఫరా పై నిఘా ఏర్పాటు చేసి ఆ భూతాన్ని తరమాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ విద్యార్థి యువత బిజెపి ని ఓడించడానికి సన్నద్ధం కావాలని తెలంగాణ విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ కి కేటాయించాల్సిన విద్యా సంస్థలను కేటాయించకుండా మోడీ పదేళ్ల అధికారంలో తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరించారని మోడీ ఎన్నికల హామీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ యువతను ఓట్ల కోసం రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడిపారని మోడీ ప్రభుత్వం విద్యా కాషాయికరణ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయకపోతే విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలంగాణ బిజెపి ఎంపీలు ఒక్కనాడు కూడా తెలంగాణ విద్యార్థి యువత హక్కుల కోసం పార్లమెంట్లో గొంతు ఎత్తలేదని నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ కేంద్రం నుండి విద్యార్థి యువకుల తీసుకు వచ్చింది ఏమీ లేదని కానీ గల్లిల్లో మతాల పేరిట మాట్లాడి రెచ్చగొట్టి రాజకీయంగా విద్యార్థి యువకులను వాడుకొని గెలిచి మళ్ళీ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు తెలంగాణ విభజన హామీలపై పార్లమెంట్ లో ఎందుకు మాట్లాడలేదని నిలదీయాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హటావో- దేశ్ కి బచావో అనే నినాదంతో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి విద్యార్థి లోకం సన్నద్ధం కావాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ సాయి రెడ్డి రాహుల్ నాగరాజు ఎండిగని మణింద్ర తదితరులు పాల్గొన్నారు

# నెక్సస్ హైదరాబాద్ మాల్లో పండుగ షాపింగ్ మహోత్సవం - ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు

హైదరాబాద్,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): నెక్సస్ హైదరాబాద్ మాల్ పండుగ షాపింగ్ మహోత్సవానికి ముస్తాబైంది. ఉగాది, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ప్రత్యేక షాపింగ్ అవర్స్ ఈవెంట్‌కు సాదర స్వాగతం పలుకుతుంది. ఈ షాపింగ్లో పండుగ దుస్తులు, ఇతర వస్తువులు అన్నీ ఒకే గొడుగు కింద అందుబాటులో కలవు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని నెక్సస్ హైదరాబాద్ మాల్ను పూలతో అలంకరణల చేశారు. ప్రతి మూలను ఇనస్టాగ్రామ్ బ్యాక్ డ్రాప్‌గా మార్చారు. ప్రియమైన వారితో చిరస్మరణీయమైన క్షణాలను ఇక్కడ క్రియేట్ చేయొచ్చు. సంగీత ప్రదర్శన కస్టమర్లకు మరింత ఉత్సవాన్ని ఇవ్వనుంది. రంజాన్, ఉగాది సందర్భంగా సంప్రదాయ దుస్తులను కోరుకున్న వారికి విస్తృత శ్రేణిలో ఉన్నాయి. కస్టమర్లు ఏం కోరుకున్నా అవి ఈ మాల్లో కలవు. మరింత ఉత్సాహపరిచేందుకు బహుమతులు కూడా ఉన్నాయి. ఈ పండుగ సీజన్‌లో ఆనందాన్ని పంచడానికి నిబద్ధతతో నెక్సస్ హైదరాబాద్ మాల్ అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది.



రాబోయే ఉగాది, రంజాన్ పండుగల కోసం షాపింగ్ అవసరాల కోసం ఈ అవకాశాన్ని కోల్పోకండి.

# 41 రోజులపాటు నిత్య అన్నదాన కార్యక్రమం...

-అన్నదాన కార్యక్రమంలో పాల్గొనదలచిన స్వాములు ధన వస్తు రూపేనా సహకరించాలి

-22 వార్డు కౌన్సిలర్ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్





కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 22వ వార్డు రాంనగర్ లో గల హనుమాన్ దేవాలయంలో రామ్ యువసేన సమితి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు హనుమాన్ దీక్ష స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే స్వాములు ధన రూపేనా వస్తురూపెనా సహకరించి 41 రోజుల అన్నదాన కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు అందించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని రామ్ యువసేన సేవా సమితి సభ్యులు కోరారు

ఇట్టి అన్నదాన కార్యక్రమం 22వ వార్డు కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు

# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

**బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**తీగలగుట్టపల్లి బస్తీ దవాఖాన సందర్శన**

కరీంనగర్ జిల్లా ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులకు సూచించారు. ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వెంటనే హాస్పిటల్ కు తరలించి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడికి వైద్య సేవల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మందులు ఇస్తున్నారా.. పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్నారా.. అని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్ రూమ్, ల్యాబ్, వివిధ వార్డులను పరిశీలించారు. రోజు పేషెంట్లు ఎంతమంది వస్తారు.. వారికి అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షల రిపోర్టుకు అవసరమైన ప్రింటర్, కంప్యూటర్ ను అందిస్తానని, ఈ మేరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్యాధికారినీ ఆదేశించారు. వీటిని త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహారిం చవద్దని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు హాస్పిటల్ వచ్చే వారికి అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, పీఓ ఎం హెచ్ ఎన్ సన జువేరియా, వైద్యాధికారులు లావణ్య, సాహితీ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాలు జాతర మహోత్సవం...

**రేణుక ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ బోగస్ శ్రావణి**



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాల జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజశేఖర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కుర్మ రమేష్ రూరల్ మండల కోశాధికారి నాగరాజు బూత్ అధ్యక్షులు మెల్ల దామోదర్ కూర్మరాజు తిరుపతి మిల్కూరి రాజన్న వేణు మల్లేశం రోహిత్ శ్రీను మహేష్ శ్రీధర్ లక్ష్మణ్ గౌడ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...

**జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# రైతు కోసం జంగు సైరన్ రైతు దీక్ష



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) రైతు కోసం జంగు సైరన్ రైతు దీక్ష కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం కరీంనగర్ లో చేపట్టారు ఇట్టి దీక్ష కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ తో పాటు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబుబా బాద్. ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ,ఏపిఓ, ఓపిఓలు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి అన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2 వ రోజు శిక్షణా కార్యక్రమంలో లిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానం లో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని లిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి అన్నారు

ఈ కార్యక్రమంలో లిఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,లి మాస్టర్ ట్రైనర్లు రాము, మరియు ప్రెసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

**: కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఏప్రిల్02(వుదయం ప్రతినిధి):రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులకు సూచించారు. ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వెంటనే హాస్పిటల్ కు తరలించి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడికి వైద్య సేవల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మందులు ఇస్తున్నారా.. పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్నారా.. అని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్ రూమ్, ల్యాబ్, వివిధ వార్డులను పరిశీలించారు. రోజు పేషెంట్లు ఎంతమంది వస్తారు.. వారికి అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షల రిపోర్టుకు అవసరమైన ప్రింటర్, కంప్యూటర్ ను అందిస్తానని, ఈ మేరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్యాధికారినీ ఆదేశించారు. వీటిని త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహారిం చవద్దని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు హాస్పిటల్ వచ్చే వారికి అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, పీఓ ఎం హెచ్ ఎన్ సన జువేరియా, వైద్యాధికారులు లావణ్య, సాహితీ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం చెల్లించాలి

**- రైతులను ఆదుకోవాలి**
**పంటలకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 అదనంగా ఇవ్వాలి:**
**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు**



అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నందు జిల్లా కలెక్టర్ బి.సంతోష్ కి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలకు రైతులకు నష్టపరిహారం పంటకు మద్దతు ధర క్వింటాలకు 500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం తరపున రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలకు నీరందక ఎండిపోతున్నాయి. చేతికొచ్చే దశలో పంటలు నష్టపోవడం రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్నది. వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారుల బృందాలను నియమించి యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నామనీ అన్నారు. వరి తో పాటు వివిధ పంటలకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చింది. ఖరీఫ్ నుంచే ఈ బోనస్ చెల్లింపు ను అమలు చేస్తామని చేయలేదు. యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నామని తెలిపారు. మా రెండు డిమాండ్లయిన పంట నష్టం వివరాల సేకరణ ,బోనస్ చెల్లింపుల పై సానుకూలంగా స్పందింస్తారని ఆశిస్తూ, త్వరగా ప్రభుత్వం రైతులను ఆదుకొని వారికి నష్టపరిహారం ఇస్తూ, క్వింటాలకు మద్దతు ధరలను తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్ గౌడ్ , విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, గద్వాల మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, హనుమంతు నాయుడు,
రాధాకృష్ణారెడ్డి, సతీష్, ప్రభాకర్ గౌడ్,రిజ్వాన్, నవీన్ రెడ్డి, కురుమన్న, నర్సింహులు, వాసుతిక్కన్న, మేస్త్రి తిమ్మప్ప, మధు, గంజి పేట రాజు, నాయకులు,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు 25వేల నష్టపరిహారం అందించాలి..

**-పంటలకు సాగునీరు ఇవ్వాలి..**
**-జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్**
**-కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఎండిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని పంటలకు సాగునీలు ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ కోరుట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు డిమాండ్ చేశారు ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్లోని అరిచిన కలెక్టర్ రాంబాబుని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లు కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నీటి నిర్వహణ విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణమన్నారు 100 రోజుల్లో చేస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని పంటలకు ఇస్తామన్న బోనస్ యాసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా కూడా ఎండ లేదని కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతున్నాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీళ్లు తాగి రైతుల్లో కన్నీళ్లు పెరిగాయి అన్నారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న మద్దతు ధరపై క్వింటాలుకు ఆధారంగా 500 రూపాయల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పటివరకు దానిపై ఎలాంటి కార్యాచరణ లేదన్నారు త్వరలో ప్రభుత్వం రైతులను ఆదుకొని వారికి నష్టపరిహారం మద్దతు ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు మెట్పల్లి మండల పరిషత్ అధ్యక్షులు మారుసాయిరెడ్డి కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు రాంరెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**మున్సిపల్ చైర్మన చిన్న దేవన్న**



అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ చైర్మన చిన్న దేవన్న మంగళవారం 1 ,10, 11 వార్డు లలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అయిజ పట్టణంలో అన్ని వార్డులలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరుగుతుందని, అందులో భాగంగా నేడు 1 వ వార్డు తెలుగుపేట, కత్తి మాన్య%శీ%, 10వ వార్డ్ లో దుర్గ నగర్, 11 వ వార్డు గుర్రంతోట,మేకల పేట ఏరియాలలో శానిటేషన్ సిబ్బంది చే బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందని తెలిపారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా ఎప్పటికప్పుడు పట్టణంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందని, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ భర్త తెలుగు ఆంజనేయులు,11వార్డు కౌన్సిలర్ భర్త ఉప్పరి చందు, మునిసిపల్ వార్డు ఆఫీసర్ రషీద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, శానిటేషన్ జవాన్లు సురేందర్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు అంటే చంద్రబాబు కు మొదటి నుండి అసూయే... ఎమ్మెల్యే అనంత.



అనంతపురం, ఏప్రిల్ 2 : ( వుదయం ప్రతినిధి )అనంతపురం నగరంలోని 34వ డివిజన్లో మంగళవారం 'ఇంటింటికీ వైసీపీ' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి సంబంధించి రూపొందించిన కరపత్రాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని, మరోసారి వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని నాయకులు కోరారు.

**ఎమ్మెల్యే అనంత కామెంట్స్ :**

మగాళ్లు లేని టైంలో వాలంటీర్లు ఇంటి తలుపు కొడుతున్నారంటూ గతంలో చంద్రబాబు విష ప్రచారం చేశారు. ఇంటి వద్దే పింఛన్ ఇవ్వకుండా వాలంటైర్లపై చంద్రబాబు%డ%కో కుట్ర. అవ్వాతాతలకు, వికలాంగులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి. మీకు ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కోర్ట్ లో వేసిన పిటిషన్ ను వెనక్కు తీసుకోండి. ప్రజలకు మంచి చేస్తే టీడీపీ కూటమికి నచ్చదు. 14 సంవత్సరాలు సీఎం గా పని చేసిన చంద్రబాబు ప్రజలకు చేసిందేంటి? సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలతో అవినీతికి తావులేకుండా పాలన సాగించిన వ్యక్తి సీఎం జగన్ . రానున్న ఎన్నికల్లో వైయస్సార్ సీపీ మరోసారి విజయం సాధించడం ఖాయం. జూన్ నెల నుండి మళ్ళీ వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ అందిస్తాం.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు..



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను కోరుట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈకార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొలెపల్లి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, అయిలాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పొడిటి ప్రసాద్ గౌడ్ కోటగిరి జలంధర్ బొల్లపల్లి రాజలింగం గౌడ్ నగునూరి గంగాధర్ గౌడ్ తో పాటు సుమారు 40 మంది గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# గుడ్ మార్నింగ్ కోరుట్ల...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణ 28వ వార్డులో మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులు కోరారు ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ భారత రాష్ట్ర సమితి పార్టీ బట్టు సునిల్ గెల్ల గంగాధర్ అతిక్ పొట్ట సురేందర్ చింతామణి ప్రభు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి..

**వరి పంటకు 500 బోనస్ ఇవ్వాలి...సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్...**



అచ్చంపేట2024ఏప్రిల్02 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరి పంట దిగుబడి రానందువలన మద్దతు ధర ఇస్తూ ప్రతి క్వింటాలుకు 500 బోనస్ ప్రకటించి రైతాంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు డిమాండ్ చేశారు.మంగళవారం అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని చెప్పిన మాట పైన నిలబడాలని అధికారంలోకి రాంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలని వారు అన్నారు ఈ దేశంలో నిరంతరం శ్రమించి వ్యవసాయం చేస్తున్న రైతుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా రైతులు పండించే పంటకు మద్దతు ధర ప్రకటించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆత్మహత్యలు నివారించడానికి ప్రత్యేకమైనటువంటి చర్యలు చేపట్టాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. కృష్ణా జలాల్లో ఉన్న నీళ్లు తగ్గుముఖం పట్టడంతో రైతులు వేసుకున్న పంట ఎండలతో ఎండిపోతుందని అట్లాంటి రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాగల్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలి

**సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ వారికి ప్రత్యేక ఫోన్ నంబర్లు**
**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**





మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ...పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుంది తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాదితులకు మెరిగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్ కి ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ ని ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు.

పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు.

ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్దిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్‌మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్‌నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. గారు తెలిపారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాగల్ల మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలను కోరినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు.ఎస్పీ జోగుల చెన్నయ్య గారు,సైబర్ క్రైమ్ డి.ఎస్.పి.శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ కరుణాకర్,సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్ ల వారీగా సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్**

కొత్తగూడ - 8712658034
కేసముద్రం - 8712658035
కురవి - 8712658036
మరిపెడ - 8712658037
గార్ల - 8712658038
దంతాలపల్లి - 8712658039
పెద్ద వంగర - 8712658040
డోర్నకల్ - 8712658041
సీరోల్ - 8712658042
గూడూరు - 8712658043
నర్సింహులపేట - 8712658044
మహబూబాబాద్ రూరల్ - 8712658045
నెల్లికుదురు - 8712658046
చిన్న గూడూరు - 8712658047
తొర్రుర్ - 8712658048
బయ్యారం - 8712658049
గంగారాం - 8712658050
మహబూబాబాద్ టౌన్ - 8712658051

# ఎమ్మెల్యే గారు జర మా మండలాన్ని పట్టించుకోరా

**-భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలని ఎమ్మెల్యే కు స్థానిక ప్రజల వినతి**
**-ఎన్నికలు వస్తేనే మా మండల ప్రజలు గుర్తొస్తారా అని గ్రామస్తుల ఆవేదన...**



జన్నారం,ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) జన్నారం మండల కేంద్రం మీదుగా భారీ వాహనాల రాకపోకలను 24 గంటల పాటు అనుమతించేలా చర్యలు తీసుకోవాలంటూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ కు మండలవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలవాసులు ఆవేదనతో మాట్లాడుతూ గత కొంత కాలంగా జన్నారం రహదారులపై ఆటవిశాఖ భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు ఎత్తివేయాలని మండల ప్రజలు ప్రభుత్వానికి,ఆటవిశాఖ అధికారులకు అనేక సార్లు విన్నవించిన సమస్య పరిష్కరించటం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.అటవిశాఖ అంక్షలు ఎత్తివేయనిచో ఉద్యమ బాట పడుతామని తెలియజేసారు.ఇప్పటికే అనేకసార్లు ఈ విషయంపై అటవీ ఉన్నత అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ ఎందుకు ఈ విషయాన్ని ఇంత చులకనగా చూస్తూ మండల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ భవిష్యత్తులో జన్నారం మండలమే లేకుండా ఏర్పడే పరిస్థితి వస్తుందని తీవ్ర ఆవేదనకు గురయ్యారు.కాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కవ్వాల్ టైగర్ రిజర్వు ఫీల్డ్ డైరెక్టర్ తో చరవాణిలో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో సామాజిక పోరాట సమితి ఉద్యమ నాయక్నుడు శ్రీరాముల భూమాచారి, బోడ ఓంకారేశ్వర్,కొండపల్లి మహేష్,దాసరి తిరుపతి, అక్బర్,మక్సూద్,సుజాత్, ముబీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

## విద్యుత్ అధికారుల నిర్లక్షానికి బలయ్యేది ఎవరో?



ముధోల్, ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ కు ముందరున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. మనిషికి అందని ఎత్తులో ఉండాల్సిన ట్రాన్స్ ఫార్మర్ నేలపై బిగించినట్లుగా మారింది. ఇలా నేలపై ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో ముఖ్యంగా ఇటు వైపు నుండి వెళ్లే మూగ జీవులకు ప్రమాదమే. గతంలో ఈ ట్రాన్స్ ఫార్మర్ నేల నుండి ఎత్తులోనే ఉన్న కొన్ని రోజుల కింద ఇక్కడ వెంచర్లు ఏర్పాటు చేయడంతో పైన ఉండే ట్రాన్స్ ఫార్మర్ నేలపై వచ్చింది. ఇలా ట్రాన్స్ ఫార్మర్ లు నేలకు ఆనుకునేటట్లుగా మారడం విద్యుత్ అధికారులు, సిబ్బంది తమ విధులు ఎంత నిబద్ధతో చేస్తున్నారో ఇదే నిదర్శనం. వెంచర్ల ఏర్పాటుకు ముందే అక్కడున్న ట్రాన్స్ ఫార్మర్ ను పైకి బిగించడం లేదా ఎక్కడైతే ఎత్తుగా ఉందో అక్కడ బిగించక విద్యుత్ సిబ్బంది చోద్యం చూస్తూ ఇతరులకు ప్రమాదకర పరిస్థితులు కొనితెచ్చినట్లు చేస్తున్నారు.

ఎవరికీ ప్రమాదం వాటిల్లక ముందే విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ ఫార్మర్ ను సరైన విధంగా బిగించాలని స్థానికులు కోరుతున్నారు.

# నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 02( వుదయం ప్రతినిధి) నాటు సారా స్థావరాలపై మద్దూర్, కోస్గి, ఎక్సైజ్ పోలీసుల సంయుక్త దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ రామ్ లాల్ తెలిపారు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు ఈ దాడులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్దూరు మండలంలో లోక్ సభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడానికి ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించడనికి శాంతి భద్రతలు పరిరక్షించే క్రమంలో డిఎస్పి లింగయ్య పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కోస్గి సిఐ సోమ నర్సయ్య ఆధ్వర్యంలో మద్దూర్, కోస్గి పోలీసులు, కోస్గి ఎక్సైజ్ పోలీసులు, టాస్క్ ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు సంయుక్తంగా పల్లే గడ్డ తాండలో మేడికుంట తండాలలో పరిసర పొలాలలో మూకుమ్మడిగా దాడులు నిర్వహించి సుమారు 1125 లీటర్ల బెల్లం పానకం, 8 లీటర్ల సరాయి స్వాధీన పరుచుకున్నట్లు వారు తెలిపారు .వీటి విలువ సుమారు లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని వాటిని పట్టుకుని ధ్వంసం చేసినట్లు మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలలో అనుమతులు లేకుండా సారాయి తయారుచేసిన లేదా అందుకు ప్రోత్సహించిన, లైసెన్స్ లేకుండా మద్యం విక్రయించిన, నిల్వ ఉంచిన, ఇతరులకు సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరం అయితే పిడి ఆక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగడానికి మండల ప్రజలు సహకరించాలని ఎస్సై తెలిపారు. ఈ దాడులలో కోస్గి ఎస్సై 2 నరేష్, ఎస్ఐ 2శ్యాంసుందర్, ఎక్సైజ్ పోలీసులు, టాస్కోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

# నేటి సమాజములో స్వచ్ఛమైన పలహారాలు దొరికేనా?

**పోషక విలువలు కలిగిన పండ్లు దొరుకునా?**
**ప్రతీ వ్యక్తి నిత్య జీవితంలో జాగ్రత్త అవసరం**
**సామాజిక కార్యకర్త మూలింటి నరేష్ కుమార్**



గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)ప్రతీ నిత్యం ఆరోగ్యం బాగోలేదనో, దైవ కార్యక్రమాలలో ఉపయోగించే పండ్లు కొనాలంటేనే భయపడుతూ కొనవల్సిన పరిస్థితి ఏర్పడినదని మూలింటి నరేశ్ అంటున్నాడు. ఒక డాక్టర్ దగ్గరకు వెళితే మంచి ఫ్రూట్స్ తీసుకొమ్మని చెపుతాడు. అలాగని మార్కెట్ కు వెళితో అక్కడ ఏది స్వచ్ఛమైన పండ్లు దొరకడం లేదు, ఏ పండ్లు తీసుకున్న కెమికల్ స్ప్రే చేసిన పండ్లు తీసుకొని మళ్ళి అనారోగ్యనికి గురికావలసి వస్తుంది. (కొన్ని సందర్భాలలో పండ్లు పరిపక్వత్వం చెందేందుకు కాల్షియం కార్బైడ్ మరి ఇతర రసాయనాలతో కృత్రిమంగా పరిపక్వత్వం చెందించి వినియోగించిన పండ్లను తినటం వల్ల శరీరం హానికరంగా మారుతుంది. తప్ప ఆరోగ్యముగా మారదని అంటున్నారు. మానవుని జీర్ణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటి వల్ల శరీరంలో కడుపులో అల్సర్లు, నాడి సంబందమైన వ్యాధులు, కాలేయ సంబదిత వ్యాధులు, చర్మ వ్యాధులు, చూపు మందగించడం, క్యాన్సర్ తదితర రోగాలు వచ్చే అవకాశం గలదు.

అలాగే రసాయనాలతో పరిపక్వత పక్వానికి వచ్చిన పండ్లు తినడం వల్ల గర్భిణీలు చిన్న పిల్లలు చాలా అనారోగ్యంకు గురి అవుతారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త ధరూర్ మండలానికి చెందిన మూలింటి నరేష్ కుమార్ కోరారు. అలాగే పండ్లు తినేముందు రెండు నిమిషాలు నీటిలో ఉంచి శుభ్రంగా కడిగి తినవలెనని ఆహార పరిరక్షణలో ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యత తీసుకొని మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. అలాగే పండ్లను ఎటువంటి కెమికల్ లేని పక్వత చెందిన పండ్లను తీసుకొని వాడండని అన్నారు. కెమికల్ స్ప్రే చేసి అమ్మే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసే బాధ్యత అధికారులదే అని, వెంటనే అటువంటి వ్యాపారస్తులను కఠినంగా శిక్షించి అమాయక ప్రజలను కాపాడాలని కోరారు.

# ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించే పి.బుచ్చిరెడ్డి పదవీ విరమణ పొందడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో సన్మాన సభ ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు పి.బుచ్చిరెడ్డి కి జిల్లా విద్యాధికారి రామ్ కుమార్ తోపాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. వారి యొక్క జీవితం భావి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని జిల్లా విద్యాశాఖ అధికారి కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఏసీజీఈ రవీందర్ రెడ్డి ఏఎమ్ఓ లక్ష్మణ్ ఎంపీడీవో ఏ. ప్రసాద్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సుభాకర్ రెడ్డి డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శంకర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘ నాయకులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా నిర్వహించాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 02( వుదయం ప్రతినిధి) పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.

మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పిఓలు, ఏపిఓలకు పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావునీయకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్ ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా సంసిద్ధం కావాలని సూచించారు. గత అసెంబ్లీలో పనిచేసిన అనుభవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది మే 3 నుంచి 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ను ఫెసిలేషన్ సెంటర్ లో వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలుపుతూ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్ల ను ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆపరేటర్లకు ఇవ్వాలని సూచించారు. ఆ నెంబర్లను ఆన్ లైన్ లో నమోదు చేసిన తర్వాత మళ్లీ సరి చేసేందుకు అవకాశం ఉండదని చెప్పారు. అలాగే విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తాము పోస్టల్ బ్యాలెట్ ను ఎక్కడ వినియోగించుకుంటున్నామనేది స్పష్టంగా నమోదు చేయాలని,

ఏ పార్లమెంట్ నియోజకవర్గం వారు ఆ పార్లమెంట్ నియోజకవర్గంలోనే పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటే బావుంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు, జిల్లా అధికారులు కృష్ణమాచారి, టైటాస్ పాల్, నారాయణపేట, ఉట్కూర్ తహాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దీక్ష లో పాల్గొన్న సురభి నవీన్ కుమార్



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చేపట్టిన బీజేపీ రైతు దీక్ష కార్యక్రమంలో సంజయ్ కి మద్దతుగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ వివిధ మోర్చల నాయకులు వివిధ పదాధికరులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నేతలు



వర్ధన్నపేట ఏప్రిల్ 2( వుదయం ప్రతినిధి): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను ప్రకటించిన సందర్భంగా సోమవారం మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వర్ధన్నపేట మండల కేంద్రము లో జన్ను నర్సయ్య,నరుకుడు వెంకటయ్య విలేఖర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చిన తిరస్కరించి ,6 గ్యారింటిలు వేగవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు జరుపుతున్నారు కనుక ప్రజలకు ముఖ్యంగా దళిత వర్గాలకు సేవ చేయాలనే లక్ష్యంతో కావ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడం రాజకీయాలలో సుధీర్ఘ అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చినందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ప్రకటించారు. ఈ రాష్ట్రములో కొందరు దళిత ఉద్యమాల పేరుతో వారి పబ్బం గడుపుకోవ డం, కోసం ఆ వర్గం, ఈ వర్గం అంటూ విభేదాలు సృష్టిస్తున్నారు. ఉద్యమాలు చేసే నాయకులకు దళిత కాంగ్రెస్ పార్టీ పక్షానసూటిగాఅడుగుతున్న ,గుళ్ళు, గోపురాలు,కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు వత్తాస్ పలుకుచున్నరు ,ఇదే కాకుండా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న పార్టీలకు ఊడిగం చేయడం ఎంత వరకు సమంజసం? దళితులు, గిరిజనులు,ఆదివాసులు గిట్టని పార్టీలకు మద్దతు ఇవ్వడం ఉద్యమకారులకు సమంజేసా మెనా? స్వాతంత్ర్యము వచ్చినప్పటి నేటి వరకు దళితులు, గిరిజనులు, ఆదివాసులు సమాజములో కాస్తో, కూస్తో గౌరవంగా బ్రతుకుచున్నరంటే కాంగ్రెస్ పార్టీ చలవే అనే విషయం గుర్తుపెట్టుకోవాలి .వాస్తవాలు ప్రజలకు తెలుసు కాంగ్రెస్ పార్టీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న 6 గ్యారింటీలు అభివృద్ధి పనులే కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయి,ప్రజలు గెలిపిస్తారు. ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గుండె రఘుపతి,వర్ధన్నపేట ఎస్సీ సెల్ మండల ప్రధాకార్యదర్శి కొండేటి మధుకర్, బోయిని రవికుమార్, కుమార్ఎస్సీ సెల్ మండల నాయకులు ముత్యాల దీపక్ లు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వ వర్ధంతి



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెల్లటూరు గ్రామంలో శ్రీ కంత మహేశ్వరుని స్వామి దేవాలయం వద్ద శ్రీ శ్రీ శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర కౌండిన్య వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ నాయవాది,సూర్యాపేట జిల్లాలో అనేక గ్రామాలకు కళ్ళు గీత లైసెన్స్ ఇప్పించినటువంటి. లైసెన్స్ ల ప్రదాత ప్రసాద్ గౌడ్ వచ్చారు. ఈకార్యక్రమం లో వెల్లటూరు గౌడ్స్ ,పురుషులు, మహిళలు అందరూ పాల్గొన్నారు. పెద్ద గౌడ్ దాసు ఆంజనేయులు, పుల్లయ్య , కళ్ళు గీత సొసైటీ సర్పంచ్ రౌతు కొండలు,శేషం శ్రీనివాస్ గౌడ్,రౌతు నాగరాజు,దాసు సైదులు గౌడ్,దాసు వీరాంజనేయులు, కారింగుల వెంకయ్య, దాసు సైదులు,రౌతు రమేష్, శేషం గోపి, రౌతు శ్రీను, దాసు రామయ్య, దాసు వీరబాబు,దాసు రాంబాబు,గాజుల శ్రీను, బంటు కృష్ణ, గాజుల శ్రీను,ఉసిరికాయల వీరబాబు, ఉసరికాయల కొండలు, మల్లాల పుల్లయ్య తదిరులు అనేక మంది పాల్గొని శ్రీ శ్రీ సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలతో ఆయనను స్మరించుకుంటూ నివాళలు అర్పించారు.

# దుర్గమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది.



ఖానాపురం ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండ గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిపల్లి తండాలోని నూతనంగా నిర్మించిన దుర్గమ్మతల్లి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. బంజారా కులస్తుల ఆరాధ్య దైవమైన దుర్గమ్మతల్లి బంజారా సోదరి సోదరీమణులు సుఖ సంతోషంగా ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో కలకలాడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని దుర్గమ్మతల్లిని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు భూక్య పద్మావతి వెంకన్న, గుగులోతు సుమన్ నాయక్, తక్కలపల్లి బాబురావు, సొసైటీ డైరెక్టర్ భూషణబోయిన రాజు, నాయకులు గుగులోతు బాలు నాయక్, జాటోత్ సదర్ లాల్, బోడ పూలునాయక్, భూస అశోక్ యాదవ్ తదితర బంజర కులస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ సైడింగ్, అసిస్టెంట్ ప్రీ సైడింగ్ అధికారులకు పూర్తిగా అవగాహన కోసం శిక్షణ

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి):పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోవ్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.


ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ...

## జెసీ శ్యాం రాథోడ్ జోన్ లెవెల్ ప్రొవిజినల్ ట్రైనర్...









ముధోల్, ఏప్రిల్2 (వుదయం ప్రతినిధి)నిర్మల్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమం మూడు రోజులుగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యం జే సీ శ్యాం రాథోడ్ జోనల్ ప్రొవిజినల్ ట్రైనర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో శ్యాం రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడే మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవాలి నిర్దిష్ట మైన సమయ పాలన కచ్చితంగా పాటించాలి అప్పుడే మనం ఏది అనుకుంటమో అధి అవుతాము అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మన జీవితాన్ని మనమే డిజైన్ చేసుకోవాలి అని మనం పైన మనకు ఆత్మవిశ్వాసం పెంపొందుచుకోవాలి అని ప్రతిదీ కూడా ప్రాక్టికల్ గా చేసి చూపించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మూడు రోజులుగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యం లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇవ్వడం జరిగింది డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులకు చాలా ఉపయోగ పడింది ఎందుకంటే కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా మెరుగు అయ్యారు. ఈ విద్య సంవత్సరం లో జేసిఐ తో విద్యార్థులకు కావలసిన అన్ని నైపుణ్యాలు తప్పనిసరి ఈ ట్రైనింగ్ సిసెన్ నీ నిర్వహిస్తము. ట్రైనర్ జే సీ శ్యాం రాథోడ్ కి ప్రత్యేక ధన్యవాదములు. జిసిఐ కు కృతజ్ఞతలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జడే భీంరావ్.జిసిఐ ఆధ్వర్యంలో మాకు ఈ ట్రైనింగ్ చాలా ఉపయోగ పడుతుంది. డిగ్రీ పూర్తి చేసిన తరువాత ఉద్యోగానికి ఇంటర్వ్యూ స్కిల్స్ నీ నేర్పారు, స్టేజ్ ఫియర్ నీ పోగొట్టారు. సమయ పాలన నేర్చుకున్నాం ,లక్ష్యాన్ని ఎలా జయించాలి అనేది చాలా చక్కగా చెప్పారు. విష్ణు డిగ్రీ కళాశాల విద్యార్థి.

# నీళ్లుండి ఆయకట్టు పూర్తిస్థాయిలో ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్.

-ఎకరాకు రైతుకు 25 వేల నష్టపరిహారం అందించాలి.

-రైతుల రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ.

-డివిజన్ కేంద్రంలో 6న రైతు దీక్ష.

-ప్రాజెక్టులో నీళ్ల ఉండి చెరువులను నింపని దద్దమ్మలు కాంగ్రెస్ ప్రభుత్వం.

-రైతు పండించిన పంటకు బోనస్ ఎక్కడ.

-అధికారం కోసం ప్రజలను రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా.

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): పాకాల సరస్సుకు రన్నింగ్ ప్రాజెక్టు ఉండి పాకాల సరస్సులో నీరు ఉండి ఆయకట్టు మొత్తం రెండవ పంటకు పూర్తిస్థాయిలో రైతులకు నీటిని అందించడంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విఫలమయ్యారని సరస్సులో నీరు ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలతో అయోమయమై నాట్లు వేయని రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఎంపీటీసీ షేక్ సుభాన్ బి మౌలానా ఇంటి వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ పాకాల సరస్సుకు రన్నింగ్ ప్రాజెక్టు ఉన్న పాకాల సరస్సులో నీరు ఉన్న ఆయకట్టు మొత్తం సాగు ఇవ్వడంలో అవగాహన లేని చోటేమోటే నాయకుల ప్రకటనలతో రైతులు అయమయంలో పడి చివరకు 70% రైతులు మాత్రమే నాట్లు వేశారని మిగిలిన 30% రైతులు నాట్లు వేయలేదని సరస్సులో నీళ్లు ఉండి నీటిని అందించడానికి ప్రాజెక్టు సిద్ధంగా ఉన్న అవగాహనలేని చోటేమోటే నాయకుల ప్రకటనలతో నాట్లు వేయని రైతులకు ఎకరాకు 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతిని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ గతంలో ప్రకృతి వైపరీత్యం వడగళ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటలను అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వయంగా నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి వెంటనే తక్షణ సహాయంగా రైతాంగానికి ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారాన్ని కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అందించిందని డివిజన్ వ్యాప్తంగా 50 కోట్ల రూపాయలను రైతులకు నష్టపరిహారం చెక్కుల రూపంలో స్వయంగా నేను అందజేశానని మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ, నష్టపోయిన రైతుల పంట పొలాలను వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించి పంటలు వేయని రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేస్తూ, రైతులకు వెంటనే నష్టపరిహారం అందించే విధంగా చేయాలని జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ, రైతులు రెండు పద్దతుల్లో పంటలు నష్టపోవడం చూస్తున్నామని తెలుపుతూ సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువచ్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వాన్ని బధనామం చేసేటువంటి దుష్ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సెల్ఫ్ గోల్ అయ్యిందని ప్రాజెక్టులు అందుబాటులో ఉన్న నీళ్లు సరిపడా ఉన్న నీళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసి చెరువుల్లో కాలువల్లో సరిపడా సాగు నీళ్లు లేవు లో వోల్టేజ్ సమస్య వల్ల మళ్లీ మోటార్లు కాలిపోవడం ప్రారంభమైందని తెలుపుతూ, నర్సంపేటకు సాగునీరు సమృద్ధిగా రావడం కోసం గతంలోనే %ఐదీవీ% 38, 40, 48 కాలువల దగ్గర క్రాస్ రెగ్యులేటర్లను నిర్మించడం కోసం కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందనితద్వారా ఎప్పటికి చెరువుల్లో, కాలువల్లో నిండుగా నీరు ఉండేదని నీళ్లు ఇచ్చినట్టే ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులకు పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. గత సంవత్సరం నర్సంపేటలో రెండో పంట విస్తీర్ణం ఎంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్లో రెండో పంట విస్తీర్ణం ఎంతో (రేపు) బుధవారం ఉదయం 10 గంటలలోపు పత్రికా సమావేశం పెట్టి చెప్పే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీ నాయకులకు నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఉందా అని ఆయన పత్రిక ముఖంగా సవాల్ విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుని నాలుగు నెలల్లోనే ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈనెల 6 లోపు సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందించనిచో తదుపరి బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల మైనిఫెస్టోలో చెప్పిన ప్రకారం వరి ధాన్యం క్వింటాకు ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు మొక్కజొన్నకు బోనస్ ఇస్తానని నేటి వరకు ఇవ్వకపోవడంపై ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడుతూ నేటి వరకు రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు ఇవ్వలేని పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 6న డివిజన్లో నిర్వహించే రైతు దీక్షకు అన్ని మండలాల రైతులు నాయకులు కలిసి పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల రైతు బంధు కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్లు తక్కలపల్లి బాబురావు, కాసా ప్రవీణ్ కుమార్, గుగులోతు సుమన్, సొసైటీ డైరెక్టర్ భూషణబోయిన రాజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే యాకూబ్ పాషా, పై%శీ%డ్ల యాదగిరి, మచ్చిక అశోక్ గౌడ్, నాయకులు ఎస్కే మౌలానా, మల్యాల మధుకర్ రావు, ఎస్కే మస్తాన్, వేల్పుల లింగయ్య, గుగులోతు బాలునాయక్, జాటోత్ సదర్ లాల్, కర్ర కృష్ణారెడ్డి, లతీఫ్ పాషా, నేలమర్రి నాగరాజు, పసునూరి వెంకన్న, కుమార్, బోడ పూలునాయక్, బూస అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న అచ్చంపేటకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

### - నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గువ్వల బాలరాజు...



అచ్చంపేట2024 ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... ఈనెల 5న అచ్చంపేటకు బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజి శాసనసభ్యులు గువ్వల బాలరాజు తెలిపారు.
నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయి సమావేశంలో భాగంగా ఈనెల అనగా తేదీ: 05-04-2024 శుక్రవారం రోజున ఉదయం 10:00 గంటలకు అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో ప్యాలెస్ లో సమావేశం జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ అందరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలు...



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలను టీబీసీ జేఏసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు మంగళవారం జిల్లా కేంద్రంలో టీబీసీ జేఏసీ కార్యాలయంలో సర్దార్ పాపన్న చిత్ర పటానికి రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ బహుజన ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ పాపన్న అని అన్నారు తెలంగాణ బహుజన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి ఏడున్నర నెలల పాటు గోల్కొండ ను ఏలిన వీరుడని మొగల్ చక్రవర్తుల అరాచక పాలనను ఎదిరించిన పోరాట ధీరుడు పాపన్న అని కీర్తించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్ ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి మున్నూరు కాపు మహిళా జిల్లా కార్యదర్శి గంగం జలజ పట్టణ మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

# రాజపేటలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం



యాదాద్రి భువనగిరి / రాజపేట,,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): రాజపేట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ శివాజీ అన్నారు. గోల్కొండ కోటపై శ్రామికుల జెండా ఎగురవేసేందుకు ప్రతిన పూనిన ధైర్యశాలి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, కులవృత్తులను ఏకం చేసి ఆయన పోరాటం చేశారని ఆయన పోరాట సేవలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తిని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు భీమ గాని గోపాల్ గౌడ్ కేజీకేఎస్ రాష్ట్ర సభ్యుడు మహేందర్ గౌడ్ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జూకంటి ప్రవీణ్ గోపగాని యాదగిరి గౌడ్ ఐలమ్మ రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్ జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల అధ్యక్షుడు బొంగో నీ ఉప్పలయ్య గౌడ్ రాజపేట దూది వెంకటాపురం సంధిల రామచంద్ర గౌడ్ పురుషోత్తం గౌడ్ వెంకటేష్ గౌడ్ కొక్కొండ సిద్దులు గౌడ్ దూసరి అంజయ్య గౌడ్ నరిశెట్టి కనకయ్య బత్తిని బలరాం గౌడ్ గోలన స్వామి తదితరులు ఉన్నారు.

# బ్రాహ్మణపల్లి గేటు చెక్ పోస్ట్ వద్ద నగదు స్వాధీన పరుచుకున్న పోలీసులు

నిజాంసాగర్, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గేటు వద్ద జాతీయ రహదారిపై ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం వాహనాల తనిఖీల్లో 2 లక్షల రూపాయల నగదును పట్టుకున్నట్లు నిజాంసాగర్ ఎస్ ఐ కే.సుధాకర్ తెలిపారు. కడప జిల్లా, ఖాజీపేట మండలం, త్రిపురాపురం గ్రామానికి చెందిన భూమి రెడ్డి లక్ష్మారెడ్డి కుమారుడు రామచంద్రారెడ్డి అనే వ్యక్తి తన కారులో కడప నుంచి హైదరాబాద్ మీదుగా ఎల్లారెడ్డి వైపునకు వెళ్తుండగా 2 లక్షల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళుతుండగా పట్టుకొని ఆ నగదును సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా డబ్బులను తరలించి నట్లయితే డబ్బులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పిట్లం ఏఎస్ఐ లింబాద్రి, పోలీస్ సిబ్బంది బాలరాజ్ పాల్గొన్నారు.



# మృతిరాలకు నివాళు లర్పించిన ఎర్రబెల్లి స్వర్ణ

వర్దన్నపేట ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి):మండలం చెన్నారం గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అడ్వకేట్ బర్ల సహాదేవ్ నానమ్మ బర్ల యకమ్మ కు భౌతిక దేహానికి వరంగల్



జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వర్ధరేశ్వరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె వెంట వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్ద సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లపు రాజు, నాగరాజు ,యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న..



కొండపాక/వుదయం: రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడతను. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ అంబటి బాలచంద్రం గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే అగ్రకుల, అగ్రవర్ణాల మతోన్మాదుల ఆధిపత్య దోపిడీ పీడనలను బహుజనులను కలుపుకొని ఎదిరించిన శూరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాజులకు, చక్రవర్తులకు దీటుగా సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నర శతాబ్దాల పూర్వమే నిరూపించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేసారు.పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయాలను తీసుకొని, బహుజనులందరినీ ఐక్యం చేసి, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు రాములు గౌడ్,యాదయ్య గౌడ్,బిక్షపతి గౌడ్,రమేష్ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



ధర్మపురి ఏప్రిల్ 02(వుదయం విలేకరి):మండలంలోని నేరెళ్ల గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా బాల.గౌడ్ మాట్లాడుతూ మొఘలాయిల పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి, గోల్కొండ కోట పై బహుజన జెండా ఎగురవేసిన ధీరుడు సర్వాయి పాపన్న అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బైరి నగేష్, కాసారపు రాజగౌడ్, గొల్లపెల్లి రాజన్న గౌడ్, పులి నర్సయ్య, బైరి చంద్రయ్య, కాసారపు సాంబయ్య, బత్తిని శ్రీను, మెరుగు సత్తన్న,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 314 వ వర్ధంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి /,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మోత్కూరులో సర్వాయి పాపన్న గౌడ్ 314 వ, వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చుకొని పేద వర్గాల కోసం నిరంతరం శ్రమించి భూస్వాములు, పెత్తం దారుల చేస్తున్న అరాచకాలపై మూడు శతాబ్దాల క్రితమే వారిని అరికట్టిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిలుకమర్రి బాబు చారి, కోమటి అనిల్, గుంటి రమేష్, దొంతోజు నవీన్ చారి, పల్లెర్ల కుమార్ బోడ కాంతయ్య, నర్సింహ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ జాతీయ రహదారి 44 పై అలంపూర్ చౌరస్తా ఫ్లే ఓవర్ పైన వెళ్తున్న బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొడంతో ప్రమాదం జరిగి విజయ భానుమూర్తి అనే వ్యక్తి ఘటన స్థలంలోనే మృతి చెందారు. విజయ్ భానుమూర్తి గతంలో వీఆర్ఏగా పనిచేశారు. ప్రస్తుతం గద్వాల జిల్లాలో ఎమ్ ఎల్ డి. కాలేజీలో విధులు నిర్వహిస్తున్నారు.ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగురవేసిన తొలి బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్.

## మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.



నర్సంపేట ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగురవేసిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి కార్యక్రమం విగ్రహా కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. మొదట పాపన్న గౌడ్ విగ్రహం నకు సొల్తీ సారయ్య గౌడ్, అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించినారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజనులు బాగుపడాలంటే రాజ్యాధికారం తోనే సాధ్యమని పాపన్న గౌడ్ భావించ్చాడన్నారు. ఆ దిశగా పాపన్న గౌడ్ 12 వేల మంది సైన్యంతో 21 కోటలు జయించి నాడు బహుజన రాజ్యం స్థాపించాడన్నారు. పోరాడిన వాడే పరిపాలనకు అర్హుడని స్థానిక ప్రజల తరుపున 30 సంహాత్సరాలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఏడున్నర ఏళ్లుగా గోల్కొండ కోట చక్రవర్తిగా పాలన సాగించాడని ఆయన వివరించారు.మొగలాయిల పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం, పెన్నా నది నుండి బీమా నది వరకు పాలించిన స్వతంత్ర రాజు పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. బహుజనులందరు ఐకమత్యంతో ఉండి బహుజనులందరిని ఏకం చేసిన రోజే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా నాయకులు బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, జూనురి నరేష్ గౌడ్ ,
ముంజ అశోక్ గౌడ్ కొండి రాము గౌడ్, బూర అశోక్ గౌడ్, జేఏసీ నాయకులు సాంబరాతి మల్లేశం, వేముల రవి గౌడ్, గుండె బోయిన హరిప్రసాద్ గౌడ్, తాబేటీ రవి గౌడ్, గండి రాము గౌడ్, డివిజన్ నాయకులు నాంపల్లి వెంకట్ గౌడ్, ఎరుకొండ రాజేందర్ గౌడ్, మండల నాయకులు గండి గిరి గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్, దూపటి కుమార్ గౌడ్, మంద కుమార్ గౌడ్, గొల్లపల్లి సురేష్ గౌడ్, జూలూరి శివ ప్రసాద్ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, సొల్టి మధు గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, పోశాల సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శ్రీ మచ్చగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతుల ఆరుగాల కష్టార్జిత పంటకు ప్రభుత్వ మద్దతు ధరలను పొందాలని, దళారుల చేతిలో తక్కువ ధరలకు అమ్ముకొని మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ వెంకటేశ్వర్లు AO స్వప్న Aeo సైదులు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు ఉపాధ్యక్షులు యాస మాధవి, డైరెక్టర్ ముక్కముల మచ్చగిరి, హమాలీ సంఘ అధ్యక్షులు వెండి యాదగిరి, సంఘ సీఈఓ నర్సిహ్మా చారి, రైతులు అంతటి బక్కయ్య, ధడిపెల్లి సుదర్శన్, బద్ధం లక్ష్మారెడ్డి, కేషబోయిన వెంకన్న, పిట్టల ముత్తయ్య, వల్లపు నర్సిహ్మా మర్రిపెల్లి ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుతో స్నేహభావం దృఢపడుతుంది...

## : మాజీ డీసీసీ అధ్యక్షులు కె ఎం ప్రతాప్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2,(వుదయం ప్రతినిధి ),127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో జామ మజీద్ మహమ్మదీయ మజీద్ కమిటీ సదర్ వారు స్కైటన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ పార్టీకి ముఖ్య అతిదులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి మక్రిబ్ కి నమాజ్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఇఫ్తార్ పార్టీలు స్నేహబాంధవ్యాలను దృఢపరుస్తాయని, అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండడానికి దోహదపడతాయన్నారు. ఇఫ్తార్ పార్టీ అంటే, మనమందరం ఒకే చోట కలిసి ఉండే ఇంటి పార్టీ అని అన్నారు.
రోజా సందర్భంగా ఇఫ్తార్ పార్టీకి విచ్చేసినటువంటి గాంధీనగర్, నందానగర్, వెంకట్రామిరెడ్డినగర్, నెహ్రూ నగర్,బిజెఆర్ నగర్, గిరి నగర్, గురుమూర్తి నగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జామ మస్జిద్ మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు మహమ్మద్ ఖాజామీయా, మహమ్మద్ సిరాజుద్దీన్, హమీద్ భాయ్, మహమ్మద్ పాషా, షేక్ బాబు మియా, తెలంగాణ గౌస్ బాయ్, అబ్దుల్ ఖాదర్,, గౌస్, జలీల్ ఖాన్,ఉస్మాన్, మొహమ్మద్ రఫీద్, మమ్మద్ నిజాం, మొహమ్మద్ రియాజ్, ఇర్ఫాన్, షాకీర్, మహమ్మద్ ఖాన్, నసీరుద్దీన్, సల్మాన్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం కై బీఆర్ఎస్ నాయకులకు ఆహ్వానం



జన్నారం, ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి) రాష్ట్రసంత్ మహాన్ తపస్వి బాల బ్రాహ్మచారి శ్రీరామారావు మహారాజు విగ్రహ ప్రతిష్టాపనకు రావాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాధావత్ పూర్ణ చందర్ నాయక్, జన్నారం మండల జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ కు మంగళవారం రోజున మండల బంజారా నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.మండలంలోని పొన్కల్ తండా రాష్ట్రసంత్ మహాన్ తపస్వి బాల బ్రాహ్మచారి శ్రీ రామారావు మహారాజు విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం రోజున నిర్వహించే మహోత్సవంకు శ్రీ సంత్ సేవాలాల్ బంజారా సేవాసమాజ్ అభివృద్ధి కమిటీ పత్రిక ఇచ్చి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సందేశ్ నాయక్, ధర్మ నాయక్, దినేష్ నాయక్,రవి నాయక్,జైపాల్ నాయక్, లక్ష్మి రామ్ నాయక్, పొడేటి నరేష్ గౌడ్,మండల బంజారా నాయకులు తదితరులు ఉన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించు కున్న

## -ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్

ధర్మపురి ఏప్రిల్ 02(వుదయం విలేకరి):కొండగట్టు శ్రీ ఆంజేయస్వామి వారిని మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 314 వ వర్ధంతి కార్యక్రమం



యాదాద్రి భువనగిరి /,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): మోత్కూరులో సర్వాయి పాపన్న గౌడ్ 314 వ, వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చుకొని పేద వర్గాల కోసం నిరంతరం శ్రమించి భూస్వాములు, పెత్తం దారుల చేస్తున్న అరాచకాలపై మూడు శతాబ్దాల క్రితమే వారిని అరికట్టిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిలుకమర్రి బాబు చారి, కోమటి అనిల్, గుంటి రమేష్, దొంతోజు నవీన్ చారి, పల్లెర్ల కుమార్ బోడ కాంతయ్య, నర్సింహ్మా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యని పరిష్కరించిన విద్యుత్ అధికారులను కృతజ్ఞతలు తెలిపిన లేక్ వ్యూ రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు



మేడిపల్లి ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ లోని లేక్ వ్యూ రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో గల 25 కె వి ఎ ట్రాన్స్ఫర్మర్ శిదిలావస్థ కి చేరడంతో అపార్ట్మెంట్ వాసులు పలుమార్లు విధ్యుత్ అధికారులకు విన్నవించుకోగా మంగళవారం విధ్యుత్ ఉన్నత అధికారులు బి. శ్రీనివాస్ రెడ్డి (ఎ డి ఈ ), ఆర్. సత్యనారాయణ రెడ్డి (ఎ ఈ ) సమక్షంలో అధిక సామర్ధ్యం గల 63 కె వి ఎ నూతన ట్రాన్స్ఫర్మర్ ని అమర్చడం జరిగింది. ఈ సందర్బంగా అపార్ట్మెంట్ వాసులు తమ సమస్యని పరిష్కరించిన విధ్యుత్ ఉన్నతధికారులు బి. శ్రీనివాస్ రెడ్డి (ఎ డి ఈ ), ఆర్. సత్యనారాయణ రెడ్డి (ఎ ఈ ) లకి కృతజ్ఞతలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ యొక్క సమస్య పరిష్కారానికి కృషి చేసి,పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అపార్ట్మెంట్ కి నూతన ట్రాన్స్ఫర్మర్ ని అమర్చడంలో కృషి చేసిన మహమ్మద్ షబ్బీర్ అలీ, మహాదేవ్ ప్రసాద్ రాజు లను లేక్ వ్యూ రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో నితీష్ భరద్వాజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



అలంపూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు 3వ తేదీ బుధవారం నాడు మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉండవెల్లి మండలం 33/11%ఖుఎ% అలంపూర్ చౌరస్తా సబ్ –స్టేషన్ నుండి వెళ్లే 11%ఖుఎ% పుల్లూరు ఫీడరు పరిధిలో, వడ్డేపల్లి మండలం 33/11%ఖుఎ% రామాపురం సబ్ –స్టేషన్ నుండి వెళ్లే 11%ఖుఎ% రామాపురం, 11%ఖుఎ% బుడ్డారెడ్డిపల్లి ఫీడర్ల పరిధిలో ఒరిగిన విద్యుత్ స్థంబాలను సరిచేయు పనులు, మిడిల్ పోల్స్ ఎత్తే పనులు అలాగే లైన్లను తాకే చెట్లకొమ్మలను తొలగించే పనులు చేయటం జరుగుతుంది. అలాగే వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ టౌన్ ఏరియాలో విద్యుత్ నియంత్రికల దగ్గర ఎర్తింగ్ పునరుద్ధరణ పనులు చేయటం జరుగుతుంది. కావున ఆయా 11%ఖుఎ% ఫీడర్ల పరిధిలో ఉండే పుల్లూరు, కలుగొట్ల, మిన్నిపాడు, రామాపురం, తిమ్మాజిపల్లి, బుడ్డారెడ్డిపల్లి, శాంతినగర్ గ్రామాలకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని విద్యుత్ శాఖ అలంపూర్ సబ్ –డివిజన్ వారు తెలిపారు.

# ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ 'సమ్మోహనం' కార్యక్రమము.





కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 02 (వుదయం) అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక రేకుర్తి లోని శుభమ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ 'సమ్మోహనం' కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై సంప్రదాయ బద్ధంగా వేద మంత్రోచ్చారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శం మరియు విద్యార్థులు సమాజంలో ప్రతిఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలి నేటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించి ఉండాలని మరియు సమాజంలో అగ్రగామిగా కొనసాగించాలని, ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే మేధాశక్తిని పెంపొందించుకొని విద్య విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటిపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగంలలో వనరులు మరియు ప్రోత్సాహం అందించడంతో పాటు వారికి ఉపశమనం కలిగించటానికి పలు వినోద కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి అత్యుత్తమ లక్షణాలతో ఉత్తమంగా ఉండాలని చెప్పారు. నేడు మన భారతదేశానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు యావత్ ప్రపంచానికి వారి ప్రతిభతో శాసిస్తున్నారు ఇది ఎంతో గర్వనీయమని చెప్పారు.

ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎలువంటి ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు వాతావరణం కల్పించాలి అన్నారు. నేడు తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కై ప్రణాళికలు రచించి తగిన విధంగా కొనసాగాలని మరియు వారి కోరికను అనుసరించి ప్రోత్సాహం అందించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటు వంటి 'గణపతి, గులాబి శరార,

అమ్మ నాన్న ప్రాముఖ్యత , హైద్రాబాద్ రజాకర్ బానిసత్వం నుండి విముక్తి', నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. అదేవిధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటు వంటి పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వాహిని మొబైల్ వాహనము ను ప్రారంభించిన కలెక్టర్





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 02( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆరోగ్య వాహిని మొబైల్ క్లినిక్ వాహనాన్ని ప్రారంభించారు. కనీస ప్రాథమిక వైద్య సదుపాయం లేని మారుమూల గ్రామాలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య వాహిని నిర్వాహకులు సాయి ప్రతాప్ దామరగిద్ద మండలానికి ఆరోగ్య వాహిని మొబైల్ వాహనము ను ఏర్పాటు చేయగా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో ఆ వాహనమును కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య వాహిని మొబైల్ వాహనమును నిర్వాహకులు సాయి ప్రతాప్ మొదటగా నారాయణపేట మండలంలోని పది గ్రామలకు ఏర్పాటు చేసి నెలలో ప్రతి వారం ఆయా గ్రామస్థులకు వైద్య సేవలను అందించారని, అంబులెన్స్ లో డాక్టర్, నర్సులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారని చెప్పారు. నారాయణపేట మండలంలో ఆరోగ్య వాహిని అంబులెన్స్ సేవలు సత్ఫలితాలు ఇవ్వడంతో రెండవ అంబులెన్స్ ను మద్దూరు మండలంలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ అంబులెన్స్ ను దామర గిద్ద మండలానికి కూడా ఏర్పాటు చేయటం శుభ పరిణామం అని కలెక్టర్ పేర్కొన్నారు. అంబులెన్స్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్య వాహిని అంబులెన్స్ సేవలను దామరగిద్ద మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అమెరికా నుంచి వచ్చి ఆరోగ్య వాహిని ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న నిర్వాహకులకు గ్రామస్థులు తమ వంతుగా సహకరించాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వాహినీ సభ్యుడు సురేష్, ఆ గ్రామ పెద్దలు మల్లికార్జున్, కిష్టప్ప, గుర్నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

# కేసిఆర్ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి

### .. ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్







మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): డోర్నకల్ పట్టణంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పర్యటించారు, డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, సతీమణి జ్యోతి జైన్, హార్ట్ బైపాస్ సర్జరీ కావడంతో పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు, అదే విధంగా మల్లం అనిల్ గారి తల్లి మల్లం రాధిక, అనారోగ్యంతో మృతి చెందడంతో రాధిక పార్థివదేహాన్నికి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పది సంవత్సరాలుగా చేసిన పాపం, ప్రజలకు శాపంగా మారిందని యూనిట్ 4 రూపాయలకే కొనుగోలు చేయవలసిన విద్యుత్తును 8 రూపాయల లెక్క ఛత్తీస్గఢ్ నుంచి కొనుగోలు చేసి సుమారు 80 వేల కోట్లు అప్పు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ మూడు లో మూడు పిల్లర్లు కుంగిపోయేది తెలుసుకున్న కేసీఆర్, మేడిగడ్డ లో ఉన్న నీటిని అన్నారం, సుధీళ్ల, ఎల్లంపల్లిలో,ప్రాజెక్టు లో నిలువ చేయకుండా.. సముద్రంలోకి వదిలి ఈరోజు ఉత్తర తెలంగాణ కరువు ఉండేలా చేసింది కేసీఆర్ అని అతను చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తి చూపే విధంగా మాట్లాడుతుండుని వాస్తవాలు ప్రజలు తెలుసుకోవాలని.. కేసీఆర్ చేసిన పాపాలకు పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు రైతులు సుఖంగా ఉండే విధంగా పాలన సాగుతుందని రెండు నెలల్లో వర్షాలు పడి కరువుకాటు లేకుండా ఉత్తర తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాలా సుశీల్ కుమార్ జైన్ మాజీ సర్పంచ్ మాద శ్రీనివాస్ తాళ్లూరి గంగాధర్ శీలం శ్రీనివాస్ ఖాదర్ బాబా సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న తాళ్లూరి హనుమ యడమకంటి రవి జాటోత్ మంగీలాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ వ్యాపారవేత్త కాలా మనోజ్ కుమార్ జైన్ సాధనాల వెంకటేశ్వర్లు నున్సవత్ రమేష్ ఆకాష్ జైన్ బాదల్ అక్షయ్ జైన్ ఉజ్వల్ జైన్ రెడ్డిబోయిన శంకర్ కొత్త యాకయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

## మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి



మధిర ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి)::ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలసాని లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ, అమరగాని వెంకన్న గౌడ్ (పోలీన్) వడ్డెబోయిన నరసింహారావు గౌడ్ మంద రామారావు గౌడ్, బండి నాగేశ్వరరావు , బచ్చుల తిరుమలరావు జలగం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్ మరికంటి వెంకట్ గౌడ్, మంద మోహన్ గౌడ్, వినోద్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16వ శతాబ్దం నాటి బాహుబలి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ ప్రతీక అని ఆయన ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. 400 యేళు దాటినా ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తెలంగాణ పాలన గౌరవానికి దీర్ఘత్యానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. పాపన్న ఆశయాలను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సంఘం కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు

ఖైరతాబాద్, ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో 5 ఏళ్లు విధులు నిర్వహించిన కానిస్టేబుల్ కృష్ణ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతడి కుటుంబం పేదరికంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నట్లు గుర్తించి వారిన ఆదుకోవడం కోసం నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు అంతా కలసి రూ. 2. 50 లక్షలు పోగు చేశారు. ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడు చేతుల మీదుగా ఆ చెక్కును కుటుంబ సభ్యులకు అందచేశారు.

# రిపోర్టర్ ఆత్మహత్య

జూబ్లీహిల్స్, ,ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ ఓ టీవీ రిపోర్టర్గా పని చేస్తున్న రఘు, బోరబండలోని తన నివాసంలో మధ్యాహ్నం ఆత్మహత్యకి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రఘు తన ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన మరణానికి స్థానిక నాయకులు, మీడియా రిపోర్టర్లు సంతాపం తెలిపారు.

## పాఠశాలకు ఫ్యాన్లు వితరణ చేసిన


### ఉపాధ్యాయురాలు పి.రేవతి రాధాకృష్ణ దంపతులు



గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని చిన్న అగ్రహారం చింతపేట లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వేసవి కాలం కావడంతో ఉ ండకపోతకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ధరూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల హరిజను చెర్రీ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి రాధాకృష్ణ దంపతులు మంగళవారం పాఠశాలకు ఫ్యానులు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు, పని ముట్లు అందజేయడనికి దాతలు ముందుకు వచ్చి తమ సహకారం అందించాలని సూచించారు.


ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# సినిమా



## నా సినిమాను నేనే డైరెక్ట్ చేసుకుంటా

సినిమాలు, వెబ్ సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి తమన్నా. తన తాజా చిత్రం 'అరణ్మనై 4' ప్రమోషన్స్‌లో భాగంగా గతంలో తాను పనిచేసిన దర్శకుల గురించి చెప్పారు. భవిష్యత్తులో తాను దర్శకురాలిని అవుతానంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'కేవీ ఆనంద్ దర్శకత్వంలో నటించడం నేనెప్పటికీ మర్చిపోలేను. సూర్య హీరోగా తెరకెక్కిన 'అయాన్' (తెలుగులో 'వీడొక్కడే') కోసం ఆయనతో పని చేశాను. ఆయన ప్రతి సన్నివేశాన్ని ఎంతో శ్రద్ధగా తీస్తారు. ఆ సినిమా కోసం నేను 15 రోజులే డేట్స్ ఇచ్చాను. నా భాగానికి సంబంధించిన షూటింగ్ మొత్తం 15 రోజుల్లోనే పూర్తి చేశారు. అది ఎలా సాధ్యమైందో ఇప్పటికీ ఆశ్చర్యమే. అనుకున్న సమయానికి పాటలు, సన్నివేశాలు అన్నీ పూర్తయ్యాయి. ఇదంతా పక్కనపెడితే ఆయన చాలా మంచి వ్యక్తి. ప్రస్తుతం మన మధ్య లేకపోవడం బాధాకరం' అని గుర్తుచేసుకున్నారు. ఇక దర్శకత్వం గురించి మాట్లాడుతూ.. "దర్శకురాలిని కావాలనే కోరిక నాలోనూ ఉంది. ఈ విషయాన్ని ఇప్పటివరకు ఎక్కడా చెప్పలేదు. ఏదో ఒకరోజు నా సినిమాను నేనే డైరెక్ట్ చేసుకుంటా" అని చెప్పి అభిమానులను ఉత్సాహపరిచారు. 'అరణ్మనై' విషయానికొస్తే.. ఈ ఫ్రాంచైజీ దాదాపు పదేళ్ల క్రితం మొదలైంది. 2014లో విడుదలైన 'అరణ్మనై' సూపర్‌హిట్ అందుకోవడంతో దానికి సీక్వెల్‌గా 'అరణ్మనై 2' తెరకెక్కించారు సుందర్. 2016లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి వసూళ్లు రాబట్టింది. దాదాపు ఐదేళ్ల గ్యాప్ తర్వాత 2021లో 'అరణ్మనై 3' విడుదలైంది.



## సూపర్ స్టైలిష్‌గా సూపర్ స్టార్ మహేశ్‌బాబు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ హ్యాండ్‌సమ్ హీరోల్లో ఒకడు మహేశ్ బాబు ఈ ఏడాది గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో మంచి వసూళ్లు రాబట్టింది. వయస్సు పెరుగుతున్నా ఆ ఛాయలేమి కనిపించకుండా కుర్రహీరోలకు లుక్ విషయంలో గట్టిపోటీనిస్తుంటాడని తెలిసిందే. తాజాగా మరోసారి మెస్మరైజింగ్, కూల్ లుక్స్‌లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చాడు. టీ షర్ట్, గళ్ల చొక్కా, ఫార్మల్ డ్రెస్‌లో లాంగ్ హెయిర్‌తో ఉన్న సూపర్ స్టార్ సూపర్ స్టైలిష్ గా కనిపిస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. మహేశ్ బాబు తాజా స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. సూపర్ స్టార్ ఇక త్వరలోనే గ్లోబల్ అడ్వెంచరస్ మూవీ ని లాంచ్ చేయబోతున్నాడని తెలిసిందే. జక్కన్న, మహేశ్‌బాబు మిక్స్‌డ్ స్టిల్‌తో.. క్యాప్షన్ లేదు.. ఫొటో చాలా మాట్లాడుతుంది.. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కొనసాగుతుందని జనవరిలో మేకర్స్ అప్‌డేట్ కూడా అందించారు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో రాబోతున్న ఈ మూవీలో పాపులర్ హాలీవుడ్ యాక్టర్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోనున్నాడట జక్కన్న.



## వెంకటేశ్-అనిల్ రావిపూడి సినిమా లాంఛ్ టైం ఫిక్స్!

టాలీవుడ్‌లో తన కామిక్ స్టైలిష్ యాక్టింగ్‌తో అదరగొట్టే యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్ ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో ఎఫ్2, ఎఫ్ 3 సినిమాల్లో నటించాడని తెలిసిందే. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలిచాయి. ఇక వెంకటేశ్ రీసెంట్ మూవీ సైంధవ్ భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద పూర్ టాక్ తెచ్చుకుంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయింది. ఇదిలా ఉంటే వెంకీ కొత్త సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తుంది. అనిల్ రావిపూడి తో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడు వెంకీ. ఈ ప్రాజెక్ట్ ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా లాంఛ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందించబోతున్నాడు. కాగా లాంఛింగ్ సెర్మనీపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కామిక్ స్టైల్ ఉన్న దర్శకుడు అనిల్ రావిపూడి. కామిక్ స్టైల్‌తో అలరించే అనిల్ రావిపూడి-వెంకటేశ్ కలిసి ఓ సినిమా చేస్తే ఎలా ఉంటుందో మరికొన్ని రోజులు ఆగితే తెలిసే అవకాశమున్నట్టు టాలీవుడ్ సమాచారం.

## విజయ్‌కి దిల్ రాజు డబ్బు సాయం



టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోల్లో ఒకడైన విజయ్ దేవరకొండ కొన్నేళ్లుగా సినిమాలతో బాగానే సంపాదిస్తున్నాడు. అయితే అతడికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయట.ఆ టైంలో అగ్ర నిర్మాత దిల్ రాజే అడ్వాన్స్ రూపంలో ఆర్థిక సాయం చేశాడట. అప్పటికి సినిమా కమిట్ కాకపోయినా తనకు సాయం చేసినట్లు విజయ్ తాజాగా వెల్లడించాడు. దిల్ రాజు బేనర్లో విజయ్ సినిమా గురించి ఎప్పట్నుంచో చర్చలు నడుస్తున్నాయి.ఎట్టకేలకు ఫ్యామిలీ స్టార్‌తో వీరి కలయిక కార్యరూపం దాల్చింది. తాను కూడా రాజుతో సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నానని.. ఐతే అది ఆలస్యం అయిందని.. ఆయనతో తనకు మంచి అనుబంధం ఉందని చెబుతూ.. కరోనా టైంలో డబ్బుల కోసం ఇబ్బంది పడుతుంటే రాజే అడ్వాన్స్ రూపంలో సాయం చేసిన విషయాన్ని వెల్లడించాడు విజయ్. ఇక రాజు బేనర్లో గతంలో తనకు అవకాశం దక్కకపోవడం గురించి విజయ్ ఓ ఆసక్తికర విషయం చెప్పాడు. రాజు నిర్మించిన కేరింత మూవీ ఆడిషన్స్‌కు తాను హాజరయ్యానని.. కానీ తనకు అవకాశం దక్కలేదని.. అప్పుడు తాను చాలా హర్టయ్యానని.. వీళ్లందరికీ తనేంటో చూపించాలి అని కసిగా అనుకున్నానని.. ఈ విషయం కొన్నేళ్ల కిందటే రాజుతో కూడా చెప్పానని.. కట్ చేస్తే ఇప్పుడు రాజు నిర్మాతగా తాను సినిమా చేశానని విజయ్ తెలిపాడు. గౌతమ్ తిన్ననూరితో సినిమా ఆలస్యం కావడం గురించి విజయ్ మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ కోసమే అది లేటైందని.. సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత నాగవంశీ, దర్శకుడు గౌతమ్ అర్థం చేసుకోవడం వల్లే ఫ్యామిలీ స్టార్ చేయగలిగానని.. ఈ విషయంలో వారికి ధన్యవాదాలు చెప్పుకోవాలని.. త్వరలోనే ఆ సినిమా ఉంటుందని విజయ్ చెప్పాడు.

## షూటింగ్‌లో జాయిన్ అయిన శృతిహాసన్



సలార్ పార్టు 1 సినిమాతో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకుంది శృతిహాసన్. ఇటీవలే స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్‌తో ×అఅఎవశ్రీ మ్యూజిక్ వీడియో కూడా చేయగా.. నెట్టింట వ్యూస్ రాబడుతోంది. తాజాగా ఈ భామ తన అప్‌కమింగ్ సినిమా చెన్నై స్టోరీస్ కు సంబంధించిన అప్‌డేట్ అందించి మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. దీూఖీూా విజేత పిలిప్ జాన్ దర్శకత్వం వహిస్తున్న చెన్నై స్టోరీస్ ది ఆరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ ఇండియన్ అడాప్షన్‌గా రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. తాజాగా ఈ మూవీ సెట్స్‌లో జాయిన్ అయింది శృతిహాసన్. ఇదే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందరితో షేర్ చేసుకుంది. వేల్స్ అండ్ ఇండియా బ్యాక్ డ్రాప్స్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్టులో వివేక్ కర్ల, నిమ్మి హరస్ గమ, సహన వాసుదేవన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో శృతిహాసన్ అను అనే ప్రైవేట్ డిటెక్టివ్ గా కనిపించనుందని సమాచారం. బ్రిటీష్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ యూకే గ్లోబల్ స్క్రీన్ ఫండ్ సహకారంతో గురు ఫిలిమ్స్, రిపిల్ వరల్డ్ పిక్చర్స్, లె లె ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ముందుగా ఈ ప్రాజెక్ట్‌లో లీడ్ రోల్‌లో సమంతను అనుకున్నారు..కానీ ఆమె స్థానంలో శృతిహాసన్ రీప్లేస్ చేసినట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. సలార్ పార్టు 2 షూటింగ్ త్వరలోనే షురూ కానున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. ఈ షూటింగ్‌తో కూడా బిజీగా కానుంది శృతిహాసన్.

# 3 రోజుల్లో నాలుగు ఆస్పత్రులు సీజ్
# ఆడపిల్లలను చిదిమేస్తున్న డాక్టర్లు

**ఖమ్మం :** ప్రాణాలు నిలబెట్టాల్సిన వైద్యులే నిలువునా ప్రాణాలు తీస్తున్న ఉదంతాలు ఖమ్మం కేంద్రంగా నివ్వెరపోయేలా చేస్తున్నాయి. మానవత్వం మంటగలిసేలా కొందరు వైద్యులు డబ్బుల కోసం చేస్తున్న వికృత క్రీడ తోటి వైద్యులను సిగ్గుపడేలా చేస్తున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే నాలుగు హాస్పిటళ్లు సీజ్ అయ్యాయంటే కొందరు ప్రయివేటు వైద్యులు చేస్తున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మంలో విలువలతో కూడిన వైద్యం చేస్తున్న డాక్టర్లను మానసికంగా కుంగదీస్తోందన్న చర్చ జరుగుతోంది. మరీ బాధాకరమైన విషయం ఏమంటే సంతాన సాఫల్య కేంద్రం అంటూ బోర్డులు పెట్టి కడుపులో పెరిగే పసి కందుల్ని చిదిమేస్తున్న వైనం వైద్య లోకాన్ని యావత్ సమాజం ముందు సిగ్గుపడేలా చేస్తోంది. మరి ఇంతలా పెచ్చుమీరి పోయిన ఈ తంతును జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారులు ఇంతవరకూ ఎందుకు గుర్తించలేక పోతున్నారనే విషయంపై సర్వత్రా విమర్శలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అబార్షన్లకు పాల్పడే హాస్పిటళ్ల రద్దుకు కూడా సిఫారసు చేసేందుకు వెనుకాడబోమని ఐఎంఏ పెద్దలు ప్రకటించారు. చట్ట ప్రకారం ఆయా హాస్పిటళ్లపై చర్యలు ఉంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి ఘటనలు సహించబోమన్నారు. ఖమ్మంలో అబార్షన్లు నిర్వహించే హాస్పిటళ్ల సంఖ్య రోజురోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. అబార్షన్ల వ్యాపారమే ధ్యేయంగా పలువురు ఖమ్మం కేంద్రంగా ఈ అమానవీయ దందాకు తెరలేపినట్టు విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. పేరుకు సంతాన సాఫల్య కేంద్రం అంటూ ఊదరగొట్టే హోర్డింగులు పెట్టి మరీ చట్ట విరుద్ధమైన చర్యలకు నిస్సిగ్గుగా తెగబడుతున్నారు. అది ఎంతలా అంటే ఒక్కో హాస్పిటల్‌లో రోజుకు కనీసం ఐదుగురికి అబార్షన్లు చేస్తున్నట్టు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించడం విస్తుగొలుపుతోంది. రెండు రోజుల కిందట మూడు హాస్పిటళ్లను సీజ్ చేసిన డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ డా.సైదులు విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఖమ్మం నడిబొడ్డున చర్చి కాంపౌండ్ సమీపంలోని సుగుణ హాస్పిటల్‌పై దాడి చేసి ఇద్దరు నెలలు నిండని గర్భిణులకు అబార్షన్లు చేసే క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆ ఇద్దరు మహిళలకు ఇంజక్షన్లు ఇచ్చి అబార్షన్‌కు సిద్ధం చేసి ఉంచిన సమయంలో పోలీసు శాఖ, వైద్యారోగ్య శాఖ దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం సీజ్ చేశారు. సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్న ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కేవలం మూడు రోజుల్లో నాలుగు హాస్పిటళ్లు సీజ్ కావడాన్ని బట్టి జిల్లా కేంద్రంలో ఎలాంటి వైద్యం నిర్వహిస్తున్నారో గుర్తించవచ్చు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా ఎలాంటి భయం లేకుండా, చట్ట విరుద్ధంగా అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారో అర్థం




చేసుకోవచ్చు. డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ క్రాస్ రోడ్డు చర్చి కాంపౌండ్ కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న సుగుణ హాస్పిటల్ లో ఇద్దరు నెలలు నిండని మహిళలకు ఆబార్షన్ చేస్తుండగా జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ యువరాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి, ట్రైనీ ఐపీఎస్ అధికారిణి మౌనిక సంయుక్త ఆధ్వర్యంలో సమాచారం మేరకు రెడ్ హ్యాండెడ్ గా హాస్పిటల్ నిర్వాహకులను పట్టుకున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు ఇద్దరు మహిళలకు ఆబార్షన్ చేసేందుకు ఇంజక్షన్ చేసి రెడీగా ఉంచినట్లు డా. మాలతి తెలిపారు. ఈ ఇద్దరు మహిళలు ఇతర ప్రాంతానికి చెందినవారేనని చెప్పారు. వీరికి 18 వారాలు, రెండునెలలు నిండనివారే. హాస్పిటల్ నిర్వాహకుల వద్ద నెలలు నిండని 50 మంది మహిళల కేసు షీట్లు లభించాయని తెలిపారు. ఆబార్షన్ చేయించుకోవడానికి వచ్చిన వారి వివరాలను ఐపి, ఓపి లో నమోదు చేయలేదన్నారు. ప్రతి కేసు షీట్ కు కోడ్ వేసి ఉన్నాయని అన్నారు. నిర్వహకులు కోడ్ ఏంటని అడిగితే సమాధానం చెప్పడం లేదన్నారు. ఆబార్షన్ కు వచ్చిన మహిళలు వాంతులు, కడుపు నొప్పితో అడ్మిట్ అయినట్లు చూపెడుతున్నారని ఆమె తెలిపారు. మహిళలను కోదాడ, కరీంనగర్, మహబూబాద్, కోరివి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు చెందినవారిగా గుర్తించించినట్లు చెప్పారు. స్కానింగ్ మిషన్ ను,రికార్డ్స్, కంప్యూటర్లను, హాస్పిటల్ను సీజ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆబార్షన్ కు సిద్ధం చేసిన ఇరువురి మహిళలను జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు ఆమె చెప్పారు.

**ఒక్కో సెంటర్‌లో యాభైకి పైగా అబార్షన్లు..**

ఖమ్మం కేంద్రంగా సాగుతున్న అబార్షన్ల దందాను పరిశీలిస్తే ఖమ్మం చుట్టుపక్కల జిల్లాలకే కాక హైదరాబాద్ లాంటి నగరాల నుంచి సైతం గర్భిణులను రప్పించుకుని బేరం మాట్లాడుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లేలా చక్క బెట్టుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అవాంఛిత గర్భం అని భావించిన వారికి ఈ హాస్పిటళ్లే దిక్కుచీలా మారుతున్నాయి. డీఎంహెచ్ఓ డా. మాలతి మీడియాతో మాట్లాడుతూ ఒక్కో సెంటర్‌లో కనీసం యాభైకి పైగా కేసులు ఉన్నట్టు తమ వద్ద సమాచారం ఉందని చెప్పడాన్ని బట్టి ఏ స్థాయిలో అబార్షన్లకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంతకి తెగించిన ఈ వైద్యులు తమ అక్రమం బయటపడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కేస్‌షీట్లు నిర్వహిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రత్యేకంగా స్కానింగ్ యంత్రాలు వాడుతూ ఆడ, మగ అనే విషయాలు కూడా తేటతెల్లం చేసినందుకు ప్రత్యేకంగా ఫీజులు దండుకుంటున్నారని అధికారులు గుర్తించారు. ఇంత అక్రమం జరుగుతున్నా అధికారులు ఇంత వరకూ గుర్తించక పోవడాన్ని బట్టి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఈ అమానవీయ వ్యాపారాన్ని ఉక్కు పాదంతో అణచివేసి ఆయా హాస్పిటళ్ల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి ఆరోపణలు ఉన్న మరిన్ని ఆస్పత్రులపై నిఘా ఉంచి నిజాలను నిగ్గు తేల్చాలన్న డిమాండ్ పెరుగుతోంది.

# గులాబీ కొత్తా నేతాలండి...



**హైదరాబాద్ :** అవును.. పాత తరం నాయకులను నమ్ముకుంటే ఎప్పటికైనా అంతే. కష్టకాలంలో ఎవరూ తోడుండరు. నిజాయితీగా ఉండే వాళ్లు కొందరే ఉంటారు. నేటి తరం రాజకీయ నేతల్లో అలాంటోళ్లు అరుదుగా కనిపిస్తారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా అదే పార్టీని నమ్ముకుని ఉండేవాళ్లు కొందరే. మిగిలినోళ్లంతా మారేటోళ్లే. ఆ విషయం గులాబీ బాస్ కు తెలియంది కాదు. ఎందుకంటే.. ఫిరాయింపులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదలుపెట్టింది ఆయనే కాబట్టి. కేవలం డబ్బు, బ్యాక్ గ్రౌండ్ ఉంటే సరిపోదన్నది ఇప్పటికైనా కేసీఆర్ కు తెలిసి వచ్చి ఉండాలి. కేసీఆర్ కు మాత్రమే కాదు అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఈ ఫిరాయింపులు ఒక గుణపాఠమని చెప్పకతప్పదు. ఈరోజు ఆ గతి బీఆర్ఎస్ కు పట్టింది. తప్పు మారుతున్న నేతలది కాదు. వారిని ప్రోత్సహించి పార్టీలో చేర్చుకుని పదవులు ఇచ్చిన వారిదే. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు భవిష?యత్ లోనూ ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతాయి. అందుకే రెండు పార్టీలూ కొత్త నాయకత్వాన్ని వెదుక్కోవడం మంచిది. ఎందుకంటే తమకు రాజకీయ బిక్ష ను పెట్టిన పార్టీని యువకులు వదులుకోరు. సీనియర్ నేతలయితేనే ఎక్కువగా పార్టీలు మారుతుంటారు. ఇప్పుడు తెలంగాణలో పార్టీ మారుతున్న వాళ్లంతా సీనియర్ నేతలే. దానం నాగేందర్ కావచ్చు.. కేకే కావచ్చు.. కడియం కావచ్చు.. ఇలా అందరూ అనేక పార్టీలు మారి వచ్చిన వాళ్లే. చంద్రబాబు ఊహించని ట్విస్ట్ కొత్త నాయకత్వాన్ని... అందుకే రానున్న కాలంలో కొత్త నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది. కేవలం డబ్బులుంటేనే సరిపోదు. నిబద్ధత,.. కట్టుబాటు.. నిజాయితీ కూడా అంతే ముఖ్యం. ఇప్పుడు అధికారంలో లేని కేసీఆర్ రానున్న ఐదేళ్లలో సీనియర్ నేతలను పూర్తిగా పక్కన పెట్టాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నాయకత్వాన్ని నియోజకవర్గాల్లో ప్రోత్సహిస్తే వారు పార్టీని నమ్ముకుని ఉంటారని భావిస్తున్నారు. ఇప్పటి నుంచే పార్టీ తరుపున పోరాడుతూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుతూ గులాబీ జెండాను ఎగురవేయడానికి వారు పనికొస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఆరంభం నాటి నుంచి అనేక మంది యువకులు పనిచేస్తున్నారు. ఉద్యమంతో కేసీఆర్ తో పాటు పనిచేసిన వారు కూడా ఉన్నారు.వారిని రానున్న ఎన్నికలలో పోటీ చేసేలా ప్రోత్సహించాలని కోరుతున్నారు. యువకులకు పార్టీ పగ్గాలను అప్పగిస్తే నాలుగున్నరేళ్లలో పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ వారు దూసుకెళతారన్న అభిప్రాయం గులాబీ పార్టీలో వ్యక్తమవుతుంది. ఇప్పుడు వెళ్లలేని, వెళ్లని సీనియర్ నేతలు కూడా కాంగ్రెస్ ద్వారాలు తెరుచుకోకపోవడంతోనే వెళ్లలేదని, ఆ నియోజకవర్గాల్లోనూ కొత్త నాయకత్వానికి బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ వినపడుతుంది. పాత తరం నేతలను పక్కన పెట్టి.. కొత్త ఫేస్ లను జనాలకు పరిచయమం చేయడం మంచిదన్న సూచనలకు గులాబీ బాస్ కు అందుతున్నాయి. ఆ దిశగా ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెడితే మంచిదని పలువురు నేతలు కూడా సూచిస్తునారు. మరి ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

## రైతులను గోసపెట్టి కాంగ్రెస్ రాక్షసానందం

**హామీలు అమలు చేయకుంటే వదిలేది లేదు**

**బీఆర్ఎస్ కు పుట్టిన బిడ్డలను కాంగ్రెస్, బీజేపీలు ముద్దాడుతున్నాయి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**పెద్దపల్లి :** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు తీసుకొస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను హోల్ సేల్ గా మోసం చేయడమే పాలనలో మార్పా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్యక్షతన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన 36 గంటల రైతు నిరసన దీక్ష ముగింపు సమావేశంలో నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతులను గోసపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని విమర్శించారు. 110 రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర వ్యవసాయ ముఖ చిత్రం మారిందన్నారు. ఎన్నికల ముందు రూ. 75 వందల కోట్లు రైతు బంధు నిధులు ఇవ్వకుండా అడ్డుకున్న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు బంధు నిధులు దారి మళ్లించి కాంట్రాక్టర్లకు దోచిపెట్టిందని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రూ. 72,815 కోట్లు రైతు బంధు ఇచ్చామని గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు 1.31 కోట్ల ఎకరాల భూమి సాగులో ఉండగా కేసిఆర్ పాలనలో 2.38 కోట్ల ఎకరాలు సాగు విస్తీర్ణం పెంచామన్నారు. 2014 కు ముందు 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండగా బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 3కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సామర్థ్యం పెంచామన్నారు. తమ హయాంలోని పథకాలను అమలు చేయకుండా అటకెక్కించారని విమర్శించారు. రూ.15 వేలు రైతు బంధు, రూ 2 లక్షలు రుణమాఫీ, తులం బంగారం, మహిళకు నెలకు రూ 25 వందలు, కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ అమలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ఖజానాను మంత్రులు బిల్లుల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ పెద్ద కుట్రకు పాల్పడిందని ఆగ్రహించారు. కాళేశ్వరం శాస్త్రీయ పద్ధతిలో నిర్మించిన అద్భుత కట్టడం బరాజ్ కం ప్రాజెక్ట్ అని అన్నారు. బరాజ్ లలో నీరు నిల్వ సామర్థ్యం తక్కువని సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన కాళేశ్వరం నీటి నిల్వ సామర్థ్యం ఉందన్నారు. రెండు పిల్లర్లు పగుళ్లు బారితే కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు. రూ.80వేల కోట్లలతో కాళేశ్వరం నిర్మిస్తే, రూ లక్ష కోట్లు అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ కు పుట్టిన బిడ్డలను కాంగ్రెస్, బీజేపీ ముద్దాడుతూ వారి అభ్యర్థులుగా బరిలో నిలుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాదం మోపిన రాష్ట్రాల్లో శని దాపురించినట్లేనని ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. ఎండుతున్న పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ 25 వేల చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మోసాలను బారాసా శ్రేణులు గ్రామాల్లో ఎండగట్టాలని పిలిపించారు. పెద్దపల్లి ఎంపీ గా బారాసా అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని కోరారు. ఒక ఎంపీ గెలిస్తే 7 గురు ఎమ్మెల్యేలు ఒడినట్లేనని చెప్పారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సర్దార్ రవీందర్ సింగ్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో నువ్వా, నేనా
# దోబూచూ రాజకీయాలు

**వరంగల్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కత్తులు నూరిన నేతలే ఆ పార్టీలో చేరుతున్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉండి అధికార పార్టీపై దుమ్మెత్తి పోసిన నేత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. ఇక బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేసిన నేత తిరిగి అదే పార్టీలో చేరబోతున్నారు. వారిద్దరూ ఒకే నియోజకవర్గానికి చెందిన నేతలు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా పని చేసిన నేతలు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య. అంతకుమించి వీరిద్దరూ ఒకే నియోజకవర్గంలో 20 ఏళ్లుగా రాజకీయ ప్రత్యర్థులు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారారు. ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఒకరు పార్టీని ముందు వీడితే. మరొకరు ఒక్కరోజు ముందు పార్టీకి దూరమయ్యారు. వీరిలో ఒకరైన కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన తరువాత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో, సంవత్సరంలో కూలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేసి రాజకీయ చర్చకు దారి తీశారు. ఇంతటితో ఆగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిపాలన విధానాలపై అసెంబ్లీలో తన మాటల దాడిని కొనసాగించారు. జనాల దృష్టిలో కాంగ్రెస్ పార్టీకి బద్ధ శత్రువుగా మారారు కడియం శ్రీహరి. కానీ తన శ్రేణులను కన్విన్స్ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ వరంగల్



పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న కూతురు కడియం కావ్య ను పోటీ నుంచి తప్పించి కాంగ్రెస్ కడువా కప్పుకోవడానికి సిద్ధమయ్యారు. అయితే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య రాకను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ ఇంఛార్జి సింగపురం ఇందిరా కడియం పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టించి అనగదొక్కిన కడియం శ్రీహరిని పార్టీలోకి తీసుకోవద్దని ఇందిరా అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా వరంగల్ పార్లమెంట్ టికెట్ కడి యం కుటుంబీకులకు ఇవ్వవద్దని బహిరంగంగానే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నారు.ఇక మరో నేత తాటికొండ రాజయ్య. బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యేగా కొనసాగిన రాజయ్య 2 నెలల కిందట బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్ర విమర్శలు చేస్తూ పార్టీని వీడారు. అయితే రాజయ్య కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమైనప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈలోపు కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరుతుండడంతో ఇక రాజయ్య చేరిక కష్టంగా మారింది. ఇంతలోనే బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ పార్లమెం టుకు అభ్య ర్థులు కరువు కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం తాటికొండ రాజయ్యను పార్టీలోకి ఆహ్వానించింది. పార్టీ అధినేత, ముఖ్య నేతలు రాజయ్యకు ఫోన్ చేసి పార్టీలోకి పిలవడంతోపాటు వరంగల్ పార్లమెంటు టికెట్ కేటాయిస్తా మని రాజయ్యతో చర్చించినట్లు సమాచారం. అందుకు రాజ య్య సైతం సాను కూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అయి తే తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ లోకి రావడానికి పెద్దగా వ్యతిరేకత లేదని చెప్పవచ్చు. వరంగల్ పార్లమెంటు టికెట్ పై ఆశలు పెట్టుకున్న ఒకరిద్దరు నేతలు తప్ప తాటికొండ రాజ య్యను వ్యతిరేకించేవారు ఎవరూ లేరు దీంతో తాటికొండ రాజయ్య టీఆర్ఎస్ లో చేరిక దాదాపు ఖరారు అయినట్టే తెలు స్తుంది. ఏది ఏమైనా ఒకే నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నేతలు ఒకరు బీఆర్ఎస్ పార్టీని దూషించి వీడి తిరిగి అదే పార్టీలోకి వస్తున్నారు. మరొకరు బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ను ఓ రేంజ్ లో దూషించి.. అదే పార్టీలో చేరడానికి సిద్ధం కావడంతో వరంగల్ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది.

## అక్రమంగా తరలిస్తున్న గోవులు పట్టివేత

**విజయవాడ నుండి హైదరాబాద్,బహదూర్ పూర్ కు తరలింపు**

**సుమారు 80 నుండి 90 వరకు గోవుల పట్టివేత**

**షాద్ నగర్ :** అక్రమంగా పొరుగు రాష్ట్రాల నుండి హైదరాబాద్,బహదూర్ పూరకు తరలిస్తున్న గోవులను ఆదివారం రాత్రి ఆర్య సమాజ్ తెలంగాణ అధ్యక్షులు దీఫక్ సింగ్,యువకులు పట్టుకుని రక్షించారు.తెలిపిన సమాచారం ప్రకారం... ప్రతి రోజు రాత్రి పూట విజయవాడ నుండి హైదరాబాద్,బహదూర్ పూర వరకు గోవులను తరలించడం జరుగుతుందని అన్నారు.ఈ క్రమంలో కొత్తూరు ప్రాంతంలో తెలిసిన వ్యక్తులు ఉండడంతో గోవులను గమనించిన పలువురు స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు.గోవులను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని పూర్తి వివరాల కోసం విచారిస్తున్నామన్నారు.

## విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ర్యాంక్

**మంథని :** ట్రస్మ ,ఈ అభ్యాస్ హైదరాబాద్ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్ లో మంథని పట్టణంలోని శ్రేష్ట కిడ్స్ స్కూల్ చదివే 5వ తరగతి విద్యార్థిని వేముల అభిగ్న గౌడ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంకు సాధించింది. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో శ్రేష్ఠ కిడ్స్ స్కూల్ కు ట్రస్మ ఒలింపియాడ్ బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్ కూడా అందించారు. కరస్పాండెంట్ సిరిపురం క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ బిందుల ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థిని ఈ ఘనత సాధించింది. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని అభిగ్న గౌడ్‌తో పాటు స్కూల్ యాజమాన్యాన్ని ఆదివారం సాయంత్రం హైదరాబాదు లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో బహుమతులు ప్రదానం చేసి సన్మానించారు . విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంలో తోడ్పాటును అందించిన వారి తల్లిదండ్రులకు పాఠశాల తరఫున కరస్పాండెంట్ క్రాంతి కుమార్ ప్రిన్సిపల్ బిందు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.